Reg. No. 1118.

Founder : K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, MONDAY, 21-12-42 * No. 234

కలకత్తాపై నిన్నరాత్రి శత్రువిమానదాడి

రెండుగంటలకాలం విమానదాడి హెచ్చరిక

సైనికస్థావరాల కెట్టి నష్టము కలుగలేదు

పగటానికికలిగిననష్టం అత్యల్పం

న్యూఢిల్లీ, డిసెంబరు 21:—

డిసంబరు 20వ తేది ఆదివారంరాత్రి కలకత్తా ప్రాంతమువై శత్రువిమానములు దాడి సలిపినవని ఇండియా ప్రభుత్వప్రకటన తెలుపుచున్నది.

రెండుగంటలకాలం హెచ్చరిక:

విమానదాడి హెచ్చరిక రాత్రి 10-17 గంటలకు గావింపబడెను. కాదాపు రెండు గంటల అనంతరం శత్రువిమానాలు వెడలిపోయిన పని 'ఆల్‌క్లియరు' హెచ్చరిక గావింపబడెను. విమానదాడి హెచ్చరిక గావింపబడిన అనంతరం ఒక గంటకాలము అనగా 11-20 గంటలకు శత్రువిమానాలు నగరము మీదికివచ్చినవి. అరగంటకాలం ఈ విమానాలు నగరంమీద తిరిగి బాంబులు వేసినవి.

మరికొన్ని వివరాలు

శత్రువిమానాలు ఆకాశంలో నాలాగు ఎక్కువ తిరుగుచుండెను. వాటిని తరుముటకై పెక్కు ఫైటర్లు పంపబడెను. ఈ ఫైటర్లు పోవుటచే కలిగిన ధ్వని నగరమందంతటను వినపడుచుండెను. రాత్రివేళ జపాను సైమానికులు దాడి సలుపుట కిదియే మొదటిపర్యాయము. కలకత్తా సంరక్షణపు పేర్పాటులు చక్కగ యున్నవని శత్రువుకు తెలియుటచే వారు రాత్రివేళ దాడి సలిపి రని ఊహింపవచ్చును.

నష్టం అల్పం

కలకత్తానగరంలో ఇటీవల కొన్ని పర్యాయములు శత్రుదాడి హెచ్చరికలు గావింపబడెనుగాని బాంబులుపడుట కిదియే మొదటిపర్యాయము. విస్తీర్ణ ప్రదేశమున అచ్చటచ్చట బాంబులు వేయబడెను. నగరము వెలుపలకూడ బాంబులుపడినవి. సైనికస్థావరముల కెట్టినష్టము కలుగలేదు. ప్రజలలో బహుకొద్దిమంది బాంబుప్రమాదాలకు గురియైరి. నష్టము అత్యల్పము. సైనికశాఖలకు చేరినవా రెవ్వరికి గాయములు తగులలేదు.

ప్రజల ప్రశాంత ప్రవర్తన

కలకత్తా నగరం శత్రు విమానదాడికి గురికావచ్చు నని యెంతోకాలంనుండి స్వాభావమను సంరక్షణపు పేర్పాటులు గావింపబడుచుండెను. ఆ కారణంవల్ల జపాను సైమానికులు జరిపిన మొదటి దాడిసందర్భమున ప్రజలు ప్రశాంతముగ ప్రవర్తించిరి. విమానదాడి హెచ్చరిక గావింపబడగానే ఎచ్చటి ట్రాంబండ్లు అచ్చట నిలపబడెను. ప్రజ లందరు సురక్షిత స్థానముల చేరుకొనిరి. బండ్లన్నియు నిలచిపోయినవి. సినిమాప్రదర్శనములు నిలిపివేయబడి అందున్న ప్రేక్షకులు వసారాలలో దాగుకొనిరి. ఏ. ఆర్. పి. వారి ఏర్పాటులఫలితముగ దీపములకాంతి ఎచ్చటను కనపడకుండెను.

ఉదయ మగుసరికి కలకత్తాపై శత్రుదాడి జరిగిన వనువార్తలతో పత్రికల ప్రత్యేక అనుబంధములు వెలువడెను.

బర్మాలో మిత్రసేనల పురోగమనం

టాంగువిమానాశ్రయంపై దాడి

న్యూఢిల్లీ, డిశంబరు 20:—

ఇండియా జాయింటు కమాండు యుద్ధప్రకటనమునందు ఈ క్రింది విధముగా కలదు:—

నిన్న, డిసెంబరు 19 తేదీన, మన సైనికులు అరకాన్‌లో దక్షిణముఖముగా పురోగమనము సాగించిరి. శత్రువుతో ఎట్టి సంఘర్షణ జరుగలేదు.

విమానదాడులు

నిన్న పగటిపూట, ఈయుద్ధ కార్యముల యందు సహాయపడుచున్న మన ఫైటర్లు ఆక్యాబ్ ప్రాంతమునందలి మాయూనదిపై విహారము సల్పి శత్రువుచే నాక్రమింపబడియున్న భవనములను నాశనముగావించెను.

టాంగూపైదాడి

నిన్నరాత్రి మన బాంబర్లదళ మొకటి టాంగూ విమానాశ్రయముపై దాడిగావించెను. బాంబులన్నియు లక్ష్యప్రాంతమునందే పడెను. విమానాశ్రయమునందలి భవనములమీదను, విమానమార్గములమీదను బాంబులుపడి పేలుట కానవచ్చెను. శత్రువుల తాలూకు రాత్రి ఫైటర్లు మనవిమానముల నడ్డగింపగా చాల సంఘర్షణలు జరిగెను. ఈ పోరాటములో మనవిమాన మొక్కటికూడ నష్టము కాలేదు.

రూజ్వెల్టు సతిగారి సందేశం

న్యూయార్కు, డిసెంబరు 20:—

నేటిరాత్రి రూజ్వెల్టుపతి గారు రేడియో ప్రసంగంచేస్తూ 'స్వాతంత్ర్యం సంపాదించటానికి తమ స్వాతంత్ర్యాలనేకం త్యజించుకోటం అవసరమని బ్రిటిషువారు నేర్చుకున్నార'ని తెల్పిరి. 'బ్రిటను స్వతంత్రమైన ప్రపంచాన్ని కాంక్షిస్తున్నది. ఈ పౌరుషం కావలసినవారు తా మొక్కరేకారనికూడా బ్రిటిషువా రెరుగుదురు—అట్లయినట్లయితే తా మే స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నారో, దానిని పోగొట్టుకుంటారు.

అట్లాంటిక్ ప్రణాళిక అందరికీ వర్తించాలి

వాషింగ్టన్, డిసెంబరు 19:—

'భావి ప్రపంచ నిర్మాణంలో బ్రిటను కావలసి వెల్తు తన విధానా లన్నిటిని అట్లాంటిక్ ఛార్టరు సూత్రాలను ఆధారంగా జేసికొని నిర్మించాలి' అని అమెరికా సంయుక్తరాష్ట్రాలలో న్యూజీలండ్ మంత్రిగారైన వాల్టర్ నాషుగారన్నారు.

"నేను బ్రిటిషువారికి విరోధిని కాను"

ఆరోపణలకు విల్కీగారి జవాబు

న్యూయార్కు, డిసెంబరు 20:—

బ్రిటిషురేడియోవ్యాఖ్యాతసిడ్నీ మోసిలే గారితో సంభాషిస్తూ వెండెల్ విల్కీగారు తాము బ్రిటిషువారికి విరోధికాననిన్నీ, అట్టి ఆరోపణలు అసంబద్ధమైనవనీ అన్నారు.

"బ్రిటిషుప్రజలన్నా, వారి సంస్థలన్నా నాకెంతో ప్రేమ, గౌరవము. నాకంటె బ్రిటనుకు గాఢస్నేహితుడు లేడు. బ్రిటిషు కామన్‌వెల్తు చాలా ఉత్తేజకరమైన, ఉపయుక్తమైన నిర్మాణం. బ్రిటిషువారన్న నాకింతటి గౌరవం కాబట్టే బ్రిటిషు వలసరాజ్య విధానాన్ని విమర్శించవలె నని నా కభిప్రాయం కలిగింది" అనిరి.

సార్వభౌముని బ్రాడ్‌కాస్టు

లండన్, డిసెంబరు 20:—

క్రిస్టమస్ దినాడు సార్వభౌముడు బ్రిటిష్ ప్రజలకును సామ్రాజ్యప్రజలకును బ్రాడ్‌కాస్టు ఉపన్యాసము గావించునని అధికారరీత్యా ప్రకటింపబడినది. మధ్యాహ్నము 2 గంటలకు వారు మాట్లాడుదురని ఉపన్యాసము అమెరికాలోగూడ వినిపింపబడుననియు తెలియుచున్నది.

కొత్తయెత్తు- హిట్లరు సమాలోచనలు

లావాలు, హిట్లరు, ఆక్సిసునాయకుల సమావేశం

జిబ్రాల్టరుమార్గం మూసివేస్తారా ?

బెర్లిను, డిశంబరు 20:—

జర్మనీ ఇటలీ యుద్ధ నిర్వహణాన్ని గురించి చర్చించటానికి హిట్లరు ఆక్సిసునాయకుల నందరిని సమావేశపరిచా డనిన్నీ, ఆ సమావేశానికి లావెలు గారు గూడా వచ్చారనిన్నీ హిట్లరు ప్రధానకార్యాలయంనుంచి శనివారం చేసిన ప్రకటనలో ఉన్నది.

చర్చలలో పాల్గొనినవారు

ఈసమావేశానికి ఇటలీ విదేశాంగమంత్రి కౌంటుకియానో, ఇటలీ ప్రధాన సేనాని మార్షలుకావలీరో, జర్మనీ ప్రధానసైనికాధికారి ఫీల్డుమార్షలుకీటెలు, విదేశాంగమంత్రి రిబ్బెన్‌ట్రాపు, మార్షలు గోరింగుగారలు హాజరైరి. వీరందరును చర్చించిన విషయాలన్నింటియందును పూర్తిగా ఒక ఒడంబడికకువచ్చినట్లు ఆప్రకటనలో కలదు. ఫ్రాంసు ప్రస్తుతసమస్యలుకూడ చర్చింపబడెను.

ఆక్సిసు ఆలోచనలు

లండను, డిసెంబరు 20:—

రాయిటరు డిప్లొమాటికు విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

హిట్లరు ప్రధానకార్యాలయంలో జరిగిన సమావేశం అసాధారణ ప్రాముఖ్యమును వహిస్తున్నది. ఒక్కరుతప్ప ఆక్సిసుసైనిక రాజకీయ ప్రధాననాయకు లంతా యీసమావేశమునకు వచ్చిరి. దాన్నిబట్టి యుద్ధంలో క్లిష్టమైన ఘట్టం యేర్పడ్డ దని చెప్పవచ్చు. రానివా రొక్క ముసోలినీగారు. ఆయన రాకపోవటాన్ని బట్టి చూస్తే ఆతన్ని తోసేసి ఆతని స్థానాన్ని ఆక్రమించటానికి ఆయన అల్లుడు కౌంటు కియానో ప్రయత్నిస్తున్నాడా అనిపిస్తుంది.

ఇకను లావాలును పిలిచింది యింకా ఒత్తిడిచేసి ఫ్రాంసునుంచి పనివారల నింకా పంపించేటట్లు చేయాలని స్పష్టమైంది. లావాలు విక్షికి తిరిగి రాగానే ఫ్రాంసు ఆక్సిసు యితోధికంగా కలిసి పనిచేసే ఆలోచనలు చేయవచ్చును.

ఆక్సిసునాయకులు యేవో కొన్ని స్పష్టమైన ఆలోచనలతో గూడి వెంటనే తీవ్రమైనచర్య దీసుకోటానికి సిద్ధమవుతున్నారని తోస్తుంది. ఈ ఆలోచనలు రక్షణ సన్నాహాల ననుసరించునో, లేక క్రొత్తగా అదివరకు పోనివైపు యుద్ధోద్యతిని ప్రారంభించెదరో త్వరలోనే తెలియగలదు. ఈ ఆలోచన లేవో తెలిసేవరకు ఆక్సిసుదేశాల చుట్టుప్రక్కలనున్న తటస్థదేశాలు చాలా ఆందోళనతో ఉండటానికి అవకాశం ఉంది.

స్పెయిను మీదికా, టర్కీమీదికా ?

లండను, డిసెంబరు 20:—

రాయిటరు మిలిటరీ విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

హిట్లరు ప్రధానకార్యాలయంలో జరిగిన ఆలోచనలను జూస్తే ఏదో ఒక క్రొత్త యెత్తుగడ జరిగేటట్లున్నది. హిట్లరుకు రెండే ప్రత్యామ్నాయము లున్నవి. తూర్పువైపు టర్కీకు సుండా దెబ్బతీయవచ్చు. దాంతో ఈజిప్టుకు శాకసనుకు ఉపద్రవ మున్నది. లేకపోతే స్పెయినునుండాపోయి జిబ్రాల్టరు జలసంధిని మూసేసి ఉత్తరాఫ్రికాతో మిత్రమండలికి రాకపోకలులేకుండా చేయవచ్చు. మొదటి ఆలోచన ఫలిస్తే బాకూ నూనెగనులు చేజిక్కుతవి. మోసూలు నూనెగొట్ట

(2 వ పేజి చూడుడు)

న్యూగినీ యుద్ధం :

బూనా మిషన్ ప్రాంతాన మిత్రమండలి విజృంభణ

జపానుపరిస్థితి దుర్భరమగుచున్నది

జపానుసేనానాయకుని మరణము

లండను, డిసంబరు 21:—

నైరృతి పసిఫిక్‌నందలి మిత్రమండలి సైనికాధికారుల నుండి ఈ క్రింది వార్త వచ్చినది:—

న్యూగినీయందలి బూనా మిషనుప్రాంతమునం దంతట మిత్రమండలిసేనలు దాడి ప్రారంభించినట్లు ప్రకటన జరిగినది.

ఇతర రంగములలో గూడ మిత్రమండలి వారు కొంత ముందుకుపోయిరి. సప్లయిలు, యుద్ధసామగ్రి మన సైనికుల వశమయ్యెను.

జపానుసేనాధిపతి లెఫ్టినెంటు జనరలు హోరీ యుద్ధములో మరణించినట్లు వార్త వచ్చినది. జపానువారినుండి జయించిన దేశములోనికి మిత్రమండలి టాంకులు, పదాతిదళములు జేరుచున్నవి. జపానువారి స్థితి నానాటికి అధ్వాన్నమగుచున్నది.

శత్రు కాన్వాయిపై దాడి

నైరుతి పసిఫిక్ అధికారు లీక్రింది ప్రకటన గావించిరి:—

మడంగ్: ఉత్తరతీరమున కావల శత్రు నౌకాదళములు చురుకుగా పనిచేయుచున్నవి. బూనాకు కొన్ని వందల మైళ్లదూరమునన్నున్న బిటయజ్ పైయిటు నద్ద మన గొప్పరకపు విమానములు రేయుద్ధనావలతోను, 2 వర్తకనావలతోను కూడిన ఒక శత్రు కాన్వాయిపై దాడిగావించెను. ఒక శత్రు క్రూయిజరుపై బాంబులుపడి, అది మునిగిపోయెను. ఈ దాడులలో మన విమానములు 2 శత్రువిమానములను కూల్చెను. రాత్రి సమయమున శత్రువు మడంగ్, ఫిన్స్‌హేఫెను హార్బరులలో ప్రవేశించి, ఉదయము కాకపూర్వమే ఈశాన్యదిక్కుగా వెళ్లిపోయెను.

బూనా ప్రాంతము: బలీయమగు శత్రుదుర్గములను భేదించి మన సైనికులు శేవ్ ఎండియిడెరీ ప్రాంతమును వశపరుచుకొనిరి. ఎడమ తట్టున అంబోగా, కుమ్మినదీ ముఖముల వద్ద నచ్చటచ్చట మిగిలియున్న శత్రు హతశేషములను మన వారు పట్టివేసిరి. ఇచ్చట మన వారు 196 శత్రు శవములను పాతిపెట్టిరి. పాతిపెట్టవలసిన శవములు యింకా చాల వున్నవి. చీకటిపడిన తరువాత మన చెనుక తట్టు ప్రదేశములపై శత్రు విమానములు బాంబులు వేసెను. తరువాత మన విమానములు ఒక విమానాశ్రయముపై దాడిగావించెను.

టిమర్: మనవిమానములు ఆగ్నేయతీరమున కావల ఒక చిన్న పగుకుల నావపై బాంబులు వేసి దానిని నుంచెను.

జపానువారు సైనికులను దించి యుందురు

జపాను కాన్వాయిలోనున్న వర్తకనావలు రహాణానావలు. వానిలో సైనికులున్నట్లు కానవచ్చెను. మిత్రమండలివారు దాడిచేసిన తరువాత ఈ కాన్వాయి రెండు

(4..వ పేజి చూడుడు)

ప్రాచ్యదేశాల ప్రబోధం

(౧)

బ్రిటను అమెరికాల ఆధిక్యతను అవి అంగీకరించడం లేదు

నూతనఅంతర్జాతీయత- వెండెల్‌విల్కీ భావాలు

లండన్, డిసెంబరు 19:—

నేడు వెలువడ్డ 'టైమ్సు' పత్రికలో వెండెల్ విల్కీగారు చేసిన ముఖ్య ప్రకటన ఒకటి ప్రచురించబడింది.

యుద్ధం విషయమై తన ప్రధానవైఖరి యేమిటో విల్కీగా రీప్రకటనలో వివరిస్తూ ఇట్లా అన్నారు:

ఒక సంప్రదాయం

"ఆంగ్ల, అమెరికాదేశాలు రెంటికీ సమానమైన విజ్ఞానం వుంది. శాంతిస్థాపనవిషయంలో ఆంగ్ల-అమెరికాదేశాలు రెండూనాయకత్వం వహించాలి. అటుతర్వాత, ప్రపంచబలాబలాల నిర్ణయంలో రష్యా చైనాలు అప్రధానమైన పాత్రలు ధరించాలి. తరతరాలుగ వస్తున్న సిద్ధాంత మిది. ఈ సిద్ధాంతాన్ని సమర్థించటానికి తగిన కారణాలు దొరకకపోవు.

'నేను ఈ సంప్రదాయాన్ని అంగీకరించను'

నేను మాత్రం ఈసిద్ధాంతంతో సంపూర్ణంగా భేదిస్తున్నాను. రష్యను ప్రజలలో కలిగిన అద్భుతమైన అభివృద్ధిని, నూతన రష్యాలోని విద్యాభివృద్ధి, ఆరోగ్యాభివృద్ధిని మనం గమనించటం లేదన్నమాట. ఈ యుద్ధంలో జయించటానికి రష్యనులు కనీసం ఇతరులతో సమానంగా చైనా పాటుబడ్డారన్న విషయాన్ని మనం మరుస్తున్నామన్నమాట. నిశ్చితమైన లక్ష్యంతో ఒక ప్రముఖనాయకుడిచేత నడపబడుచున్న నూతన చైనా విషయం మనం పాటించటం లేదన్నమాట.

మధ్యప్రాచ్య ప్రబోధం

మధ్యప్రాచ్యంలోని ప్రజలలో కలిగిన ప్రబోధాన్ని గమనించటం లేదన్నమాట. చైనాలోగాని, రష్యాలోగాని, మధ్యప్రాచ్యం, సమీపప్రాచ్యంలో ఏ దేశాల్లోగాని నేను మాట్లాడిన నాయకు లెవ్వరూ ఆంగ్లో-అమెరికను ప్రాబల్యాన్ని ఆమోదించటంలేదు.

భావాలు మారాలె

ఇది విచారహేతు వేమో నాకు తెలియదు. కాని, దీని అర్థం ఏమంటే అమెరికనులూ, బ్రిటిషువారూ మన ముభయులమూ మనభావాలు మార్చుకోవాలి. యుద్ధానంతరం శాంతి నిర్మాణంలోనూ, ప్రపంచపునర్నిర్మాణంలోనూ మనతో సమానులుగా రష్యా, చైనాలను పరిగణించాలి. తూర్పుఖండంలో అంతటా ఇదేభావం ప్రబలివుంది. టర్కీ, లెబనన్, సిరియా, సైగిరియా, ఇరాన్ ఈదేశాల్లో ప్రతిచోటా నేనిదే అభిప్రాయం విన్నాను. తరతరాలుగ వారికి మనకూ వస్తున్న ఈ సంబంధాన్ని వారు తిరస్కారభావంతో

(4 పేజి చూడుడు)

సీసా 1 ౫ 1 రూపాయి.

ట్యూనిషియా

పెద్దయుద్ధం ప్రారంభమగుసూచనల

పిచాసు ఆక్రమణ

లండను, డిసెంబరు 20:—

ట్యూనీసియాకు చాలా మిత్రమండలినే లు తెప్పింపబడినవనియు, త్వరలో ఆ గొప్పయుద్ధము ప్రారంభింపగల దనియు జర్మనుల అధీనమున గల ప్యారిసు రేడియో ప్రకటించెను.

పిచాసు ఆక్రమణ

లండను, డిసెంబరు 20:—

పశ్చిమట్యూనిసియాలో పిచానును ఫ్రెంచివారు పట్టుకొనిరి. చాలామంది శత్రుసైనికులు ఖైదీలుగా పట్టుపడిరి. ఉత్తరట్యూనిసియాలో నేలమీద పోరాటము జరుగలేదు.

ఫ్రాన్సు నావలు

ఉత్తరాఫ్రికాలోను పశ్చిమాఫ్రికాలోను ఓరన్ కాసాబ్లాంకా డాకరు మొదలగు రేవులలో గల ఫ్రెంచి నౌకాదళము మిత్రమండలి పక్షమున చేరి పని చేయుచున్నవి.

ట్యూనీసియాలో ఫ్రెంచి సర్వసేనాధిపతియగు గిరాడ్ గారు ఫ్రాన్సునుండి బ్రిటిషు జలాంతర్గామిమీద తప్పించుకొనివచ్చినట్లు ఇప్పుడు బయలుపరుపబడినది. ఒక బోటుమీద ఎక్కి ఆ జలాంతర్గామిని గిరాడ్ గారు సమీపించుచుండగా పెద్దఅల వచ్చి బోటును బోల్తాకొట్టించెను. కాని జలాంతర్గామిలోనివారు గిరాడ్ గారిని రక్షించిరి.

విమాన దాడులు

ట్యూనిసు స్థావరములపై మిత్రమండలి విమానాలు దాడి గావించెను. స్థావరపద్దకైల్వే మెడ్లు తగులబడినవి.

నిద్రపోవుచుండిన ఒక ఇటాలియనుసేన బందీ కృతమైనది.

ఉత్తరాఫ్రికాకు మిత్రమండలి సైనిక నావలరాకను గురించి అమెరికా ప్రభుత్వమునకు నివేదిక పంపబడెను. సైనికులుంగల నావ లిదివరకు ప్రపంచచరిత్రలో ఎన్నడును ఇన్ని ఒక్కసారిగా బయలుదేరలేదట. యుద్ధనావలతో సహా ఈ నావలగుంపు సముద్రంలో, 25 మైళ్లదూరము వ్యాపించి యుండెనట.

లిబియా యుద్ధం

బ్రిటిషు బంధమునుండి జర్మను సేనలోను కాల్బలములోను అత్యధికభాగము తప్పించుకొనిపోయెనని అచ్చటినుండి వచ్చిన యతను చెప్పెను.

పారిపోవు జర్మను సేనలను బ్రిటిషువారు వెంటాడుచున్నారు.

మూట్రిటన్ వద్ద న్యూజీలాండు సైనికులు జర్మను సేనయొక్క వెనుకవైపును చేరుకొనిరి. ముందునుండి బ్రిటిషువారటకాయించిరి. బ్రిటిషు ధాటికాగలేక వెనుకకుతగ్గిన జర్మను సేన న్యూజీలాండు సేనలో చిక్కుకొనెను. కాని దానిని కొంత జర్మను సేన భేదించుకొని పారిపోగలిగెను.

చాలకాలము మన్నుటకు మంచి తృప్తికలిగించుటకు
కో-ఆపరేటివ్ హ్యాండ్‌లూమ్‌వారి గుడ్డలనే కొనుడు.
మద్రాసు హ్యాండ్‌లూం వీవర్సు ప్రొవిన్షియల్ కో-ఆపరేటివు సొసైటీ, లిమిటెడ్.
1/159, మౌంట్‌రోడ్ మద్రాసునకు సంబంధించిన 200 చేనేతసహకార సంఘములవారిచే తయారుచేయబడినవి.
రాష్ట్రములోని 16 కేంద్రములందు వివిధ మెంపోరియములలో దొరకును.

ఆరోగ్యముగా నుండి శైత్యములను గొనోట్టుకొనుడు

● ప్రతిరోజు వాటర్‌బరీస్ కాంపౌండును సేవించుచు మీ శరీరమును దృఢముగాను, ఆరోగ్యముగాను నుంచుకొనుడు. వాటర్‌బరీస్ శైత్యములు, చిట్టి, పొట్టి జబ్బులు రాకుండా చేయును. దానిలోని లివర్, మాల్టు పానీయములు మీ రక్తమును వృద్ధిచేయును. పనిపాలుపడిన దృఢళాయులనును నుంచును. మీరు కృశించువరకు వికసింపుడు.....మీ ఆరోగ్యమును రక్షించుకొనుటకు నేటినుంచే వాటర్‌బరీస్‌ను సేవించుట ప్రారంభించుడు.

వాటర్‌బరీస్ కాంపౌండు
మిమ్ముల ఆరోగ్యవంతులుగా నుంచును.

కలగలవు గుడ్డతునకల బంగీలు

క్రొత్త స్టాకు వచ్చినది. క్రొత్తరకం హెచ్చుతునకలు చౌకధరలకు గిట్టును. ఇంతవరకు ఆర్డర్లు పంపనివారు వెంటనే త్వరపడవలెను. లేనిచో యెటువంటి ధరలకును తరువాత దొరకవు. మా భాగస్వాములు కాతాదారులు లాభ మొందుచున్నారు. సరకులు వెంటనే రవాణా చేయబడును.

MAISHI BROS.,
Wholesale Cutpiece Merchants,
418, Kalbadevi Road, Bombay No. 2.

టెండరు

కర్నూలు జిల్లాబోర్డు

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, 1942-43 వ సంవత్సరమునకు కర్నూలు జిల్లాబోర్డు ఆయుర్వేదవైద్యశాలలకు సరాసరి సెంట్రల్ బోర్డు ఆఫ్ యిండియన్ మెడిసిన్స్‌వారిచే ఆమోదింపబడిన జాబితాలోనికు ఆయుర్వేదమందులు సప్లయి కావలెను. టెండర్లు 10-1-43 వ తేదీలో గా ధరావత్తుతోను రు 25-0-0 లు చెల్లించవలెను. అన్నిమందుల నూపర్లు పంపవలెను. అవి 15-1-1943 వ తేది జరుగు కమిటీలో పెట్టబడును.

కర్నూలు జిల్లాబోర్డు, తేది 17-12-42 } బి. పి. శేషిరెడ్డి, స్పెషలు ఆఫీసరు

నోటీసు

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో
E. P. No. 113 of 1942 & E A. 321/42
O. S. No. 165 of 1931

వాది:—పేరూరు వెంకటసుబ్బయ్య.

ప్రతివాదులు:—(1) మద్దెల రాగమ్మ (2) మద్దెల రామలక్ష్మమ్మ.

ఈనెలబారు వాది ప్రతివాదులమీద పొందియుండు డిక్రీనిబట్టి వారంటు అమలు జరుపుచూ యున్నాడు. ప్రతివాదులకు, హేతువునోటీసులు, సేలునోటీసులు, పాట పిటీషన్‌మీద నోటీసులుకుగాను 5-1-1943 తేదికి వాయిదా వేయబడియున్నది. సదరు వాయిదారోజున ప్రతివాదులు, స్వయముగా గాని, ప్లీడరుగారి ద్వారాగాని పగలు 10గం॥లకు హాజరై తమయొక్క ఆక్షేపణలు తెలియపర్చవలెను. లేనియెడల ప్రతివాదుల పరోక్షమందు తీర్మానించబడునని యింగుర్కల తెలియపర్చడమయినది.

రేవూరు వెంకటగోవిందరావు,
బి. యె. బి. యల్.
వాది వకీలు, నెల్లూరు.

నోటిఫికేషను

ఆంధ్ర యూనివర్సిటీ

దిగువ తెలిపిన పరములు 1942 నవంబరు 1-వ తేదీ మొదలు 2 సంవత్సరములు యూనివర్సిటీ ప్రచురణలు అమ్ముటకు సోల్‌డేజెంట్లు గా నియమింపబడియున్నారు పుస్తకములకు ఆర్డరు లన్నియు వారికే సరాసరి యివ్వవచ్చును.

మెసర్సు: కిటాబిస్తాన్, బుక్ సెల్లర్సు అలసాబాదు యూనివర్సిటీ రోడ్, యూనివర్సల్ రిజిస్టరు, పర్. సి. ఆర్. రెడ్డిగారి సన్నాన సంపుటములు తప్ప యింగ్లీషు సంస్కృత గ్రంథములు దొరకును.

మెసర్సు బెంగటరాం అండ్ కో గుంటూరు, తెలుగు గ్రంథములు దొరకును.

కే. వి. గోపాలస్వామి,
రిజిస్ట్రారు.
ఆంధ్ర యూనివర్సిటీ, గుంటూరు 16-12-42.

బెంగాల్ నాగపూర్ రైల్వే

నోటీసు

క్రిస్టమస్ శలవుల ప్రయాణము

రైళ్ల రాకపోకలు తగ్గింపబడినవని ప్రజలకు జ్ఞాపకం చేయడమైనది.

క్రిస్టమస్ శలవు రోజులలో ప్రయాణములకు రైళ్లలో అధికముగా యేర్పాటులు చేయబడవు.

క్రిస్టమస్ శలవు రోజులలో లభ్యము కాగల చోటు చాల మితముగా నుండును.

అత్యవసరమైన నేతప్ప క్రిస్టమస్ శలవు రోజులలో మీ శ్రేయము కొరకే ప్రయాణము చేయవద్దు.

గంటలపంచాంగం

చిత్రభానుసం॥ మార్గశిరము॥ పౌర్ణమి
1942 సం॥ డిసెంబరు 22 మంగళవారం

మం॥ గ్రా॥ రా॥ 7-15 మృ॥ సా॥ 6-49 వర్జ్యం లే॥ 4-8 మొ॥ 5-54 కు.

బా॥ ద్రథమ డిసెంబరు 23 బుధవారం

బు॥ కృ-ప్ర॥ రా॥ 9.20 అకు॥ రా॥ 9-24 వర్జ్య లేదు.

ఆంధ్రపత్రిక
1942-వ సం॥ డిసెంబరు 21 తేది సోమవారము

కలకత్తాపై విమానదాడి

కలకత్తాపైగూడ విమాన దాడులు ప్రారంభమైనవి. జపాను విమానములు ఇదివరకు విశాఖపట్నం, కాకినాడ మొదలగు కోస్తా రేవులపైనను, ఇటీవల చిటగాంగ్, ఫెన్నీ మొదలగు ఈశాన్యసరిహద్దు పట్టణములపైనను గూడ విమానదాడులు జరిపిన విషయము నిజమే. కాని వానికిని, నిన్న కలకత్తాపై జరిగిన దాడికిని చాల భేదము గలదు. వెనుకటి దాడులు, తప్పించుకొని వచ్చి రేవుల నాశ్రయించిన మిత్రనౌకలను శిథిలమొనర్చుటకో, లేక సరిహద్దులందలి మిత్రవిమానాశ్రయముల నెడుర్చుటకో గావింపబడెను. కలకత్తాపై గతరాత్రి జరిగిన దాడి అట్టిది గాదు. కలకత్తా యందలి సైనికరక్షణ లక్ష్యములను, నగరమును గూడ యెదుర్చుటకుగాను, ఈ దాడి యుద్దేశింపబడెనని ఇంతవరకును వచ్చిన వివరములవలన స్పష్టమగుచున్నది.

ఇండియాయందలి మిత్రసేనలు బర్మాపైకి దండయాత్రను ప్రారంభించినయెడల దానికి ప్రతీకారముగ, శత్రువులు ఇండియాయందలి పట్టణములపై నిట్టి దాడుల జరిపెదరని అనుకొనుచున్నదే. మిత్రసేనలు గత వారాంత్యమున, సరిహద్దుల దాటి బర్మాలో అక్యాబ్ పైపునకు చొచ్చుకొని పోవుచున్నవని అధికారులు ఇటీవల వెల్లడించిరి. కాని బర్మాపై దండయాత్ర కిది ప్రారంభమని మిత్రసైనికాధికారులు చెప్పుట లేదు. జపాను సైనికాధికారులు ఈ పురోగమనమును నిరోధించుచున్నటుల కనుపింపదు. అందుకు కారణ మేమైనను గూడ, బర్మాపై దండయాత్ర కిది ప్రారంభమనియే జపాను సైనికాధికారులు తలంచియుండవలెను. లేనిచో, మిత్రమండలి పురోగమనము ప్రారంభమైన ఇంతత్వరలో నిట్టి విమానదాడిని జరుపుటకు మరియొక కారణము గనుపింపదు.

పశ్చిమరంగములందు అక్షరాజ్యములస్థితి క్లిష్టమగుచుండుటతోవాని భాగస్వామి యగు జపాను, ఆసియారంగములయందేదియో కొత్తసంఘర్షణమును ప్రారంభించి, మిత్రరాజ్యముల బలములో కొంతభాగమును ఇతరరంగములకు మార్చుకొనుటకు ప్రయత్నించుట సహజము. జపాను నుండి, అక్షరాజ్యము లిట్టిసహాయము నాశించుచున్నవి. అంతియగాక, ఏడెనిమిది నెలలుగా జపాను, విశ్రాంతి గైకొనుచున్నది. దక్షిణపసిఫిక్‌నందు సాలమన్, న్యూగినీ దీవులయందు స్వల్ప పోరాటములు దప్ప, పెద్దయుద్ధములయం దెచటను జపానుపాల్గొనుచుండుట లేదు. ఈ వ్యవధియందు జపానుసైనికనాయకులు నిదురపోవుచుండు రని అనుకొనుటకు వీలులేదు. మహాసంగ్రామము తమ వర్గమునకు జయప్రదముగ ముగిసిననే తప్ప జపాను ఇంతవరకు సాధించుకొనిన విజయములు వారికి నిలువవు. ఐరోపాలో అక్షరాజ్యములను శిథిలమొనర్చిన పిమ్మట, ఆంగ్లో-అమెరికను సైనికబలమంతయు దూరప్రాచ్యమున జపానుపై కేంద్రీకరింపబడును. అట్టి స్థితి సంభవించుసరికి మిత్రబలములు కూడ కొంతవరకు శిథిలమగునను విషయము నిజమే. అయినను, చైనా రష్యాల అపారమగు సైనికుల సహాయముతో, జపానును శిథిలమొనర్చుట బ్రిటను — అమెరికా దేశములకు కష్టము గాదు. ఈ విషయములు జపాను సైనికాధికారులకు దెలియనివి గావు. అందుచే, ఈ సమయమున జపాను ఆసియాయందు మిత్రరాజ్యములకు తొందర గల్గించుటకు ప్రయత్నించవచ్చును. కనుక, జపాను నిపుడు మిత్రదేశములు కడుజాగ్రత్తతో కనిపెట్టియుండవలసియున్నది.

భారతదేశమునందలి మిత్రసైనికాధికారు లిందుకు తగినరక్షణ సన్నాహము లన్నియు పూర్తిచేసిరనియే చెప్పవచ్చును. మిత్రవిమానములు, బర్మాలో చాల లోపలి ప్రాంతములకునుగూడ చొచ్చుకొనిపోయి, వేగుచూచి వచ్చుచున్నవి. ఇండియాపై దండయాత్రసన్నాహములుగాని అందు కవసరమగు సైనిక కేంద్రీకరణములుగాని వాని కెచ్చటను గనుపింపలేదు. అదియే నిజమగుచో ఇండియా ఈశాన్య భాగమునకు శత్రుదండయాత్ర ప్రమాద మెద్దియును లేదని నమ్మవచ్చును. అటులనే, బలగాలాభాతమున గూడ మిత్రనౌకాదళములు గస్తీ తిరుగుచున్నవి. ఇండియా మహాసముద్రమున బలమగు నౌకాదళసహాయము లేకుండ, బర్మాలోనికి మిత్రసేనలు దండయాత్రను సమకట్టవు. కనుక, దక్షిణ ఇండియా తీరమునకు ఎక్కువ ప్రమాదముండదు. అపుడపుడు, ఒకటి రెండు శత్రువిమానములు మాత్రము తప్పించుకొని లోనికి రావచ్చును. అంతకంటె ఇండియా తూర్పుతీరమున కిపుడెట్టి తొందర యునుండదు. అయినను, కలకత్తాపై విమానదాడితో, సంగ్రామము భారతదేశమునకుగూడ వ్యాపించుచున్నదని భావించి, ప్రజలును అధికారులును గూడ ఎట్టిపరిస్థితులైన ఎదుర్కొనుటకు సంసిద్ధముగ నుండవలసి యున్నది.

అహమదాబాదులో అల్లరులు

పోలీసు తుపాకి కాల్పులు

బొంబాయి మిల్లులో బాంబు

(అసోసియేటెడ్ ప్రెస్)

అహమదాబాదు, డిసెంబరు 20:—

నేడు అహమదాబాదునగరములో మంజవిపీఠిలో వక పూలేగింపు బయలుదేరినది. దానిని చెదరగొట్టుటకు పోలీసు రువచ్చిరి. ప్రజలు వారిమీద రాళ్లనువిసరిరి. పోలీసువారు ప్రజలమీద అయిదుసారులు తుపాకులు కాల్చిరి.

ఆపీఠిలో నేవకపోలీసువాక్‌మీద ప్రజలు రాళ్లువిసరిరి ఇద్దరు ఎక్సయిజుకనిస్టేబులులకు కొద్దిగా గాయములు తగిలినవి. పోలీసువారక్కడ వకనిని అరెస్టుచేసిరి.

కన్సర్వెన్సీఆఫీసుకు నిప్పు

అహమదాబాదులో వక మ్యునిసిపలు కన్సర్వెన్సీ ఆఫీసుకు యెవరోనిప్పుపెట్టిరి. దానిలోని కర్రసామానులును రికార్డులును తగులబడిపోయినవి.

డాన్‌నది పొడుగున రష్యనుల విజృంభణము

వరోనెజురంగంలో 15 జర్మను డివిజనులు చుట్టుముట్టబడు అవకాశము

వరోనెజు- రాస్టావు, రాస్టావు - స్టాలిన్గ్రాడు, ఖార్కావు - స్టాలిన్గ్రాడు రైలుమార్గములపై రష్యనుసేనల దాడులు

మాస్కో, డిశంబరు 21:—

డాన్‌నది పొడుగున వరోనెజు రంగములో ఒక్క జెట్టుగా మూడు రోజులనుండి ప్రారంభమైన రష్యనుల విజృంభణమువల్ల కలుగుచున్న గొప్ప ఫలితములు:—

(1) ఇంతవరకు వరోనెజునుండి రాస్టావు వరకు పోవురైలుమార్గమును జర్మనులుపయోగించుచున్నారు. ఇప్పుడు కాంటిమిరావ్కాపట్టణ మిల్లెరావాపట్టణ రష్యనుసేనలు ఈ రైలుమార్గమును ఆక్రమించుకొనుచున్నవి. ఇచ్చట రష్యనులు అడ్డుకట్టుట వల్ల రైలుమార్గమును జర్మనులు ఇకనుపయోగింపజాలరు.

కాంటిమిరావ్కా మిల్లెరోవో లు డాన్‌వంపుకు పడమరగా వరోనెజురంగ దక్షిణభాగమునున్న స్థలములు.

(2) డాన్‌వంపుకు పడమరగా బొబోరోస్కయా అనుచోట, రష్యనులు జర్మనుసేనను భేదించుటవల్ల క్రమంగా తూర్పుకు పోయి రాస్టావు నుండి స్టాలిన్గ్రాడు రంగమునకు పోవు రైలుమార్గము వారు వశపరచుకొనుట కవకాశమున్నది. స్టాలిన్గ్రాడు రంగంలో డాన్‌వంపుకును, నాగ్లాటునకు మధ్య రష్యనుల బంధములో ఇమిడియున్న జర్మను సేనలకు సహాయము చేయుటకై రాస్టావునుండియే క్రొత్త జర్మనుసేనలు బయలుదేరుచున్నవి. ఈ సేనలే ఆ రష్యనుల బంధమును బయటినుండి భేదింపజూచును. రాస్టావునుండి స్టాలిన్గ్రాడు రంగమునకు పోవు రైలుమార్గము రష్యనుల వశమగునో మిక్కిలి ఆటలు సాగనేసాగవు.

వరోనెజురంగంలో 15 శత్రుడివిజనులదుస్థితి

(3) వరోనెజురంగం దక్షిణభాగంలో అనగా డాన్‌వంపుకు పడమరగానున్న బయళ్లలో నైరుతిదిక్కుగా గొతిలోపోగారి వాయవ్యత్వమును, పడమర దిక్కుగా వాటవుటిను - రి నాయకత్వమునను, వచ్చిన రెండు గొప్ప రష్యను సేనల మధ్య 15 జర్మను డివిజనులు చిక్కియున్నవి. స్టాలిన్ గ్రాడు రంగములోవలె వరోనెజు రంగంలోను గొప్ప రష్యను సైనికవలయ మేర్పడగలదు.

(4) ఖార్కోవు - కాలెస్కయా - స్టాలిన్‌గ్రాడు రైలుమార్గమీద రష్యనులు దెబ్బతీయుచున్నారు.

(5) దక్షిణరష్యాలో స్టాలిన్ గ్రాడు రంగములోనే కాక వరోనెజురంగంలో కూడా రష్యనులు గొప్ప యుద్ధము ప్రారంభించుటవల్ల ఇకనను ఉత్తరమున స్టాలెన్‌స్కు మాస్కోరంగములతోకూడ ఇప్పుడే గొప్ప యుద్ధము బయలు దేరుచో, దక్షిణరష్యానుండి జర్మనులొక్క సేనసైనను పంపగలిగియుండరు. దక్షిణ రష్యాలోని వారికి తలయొక్కలు గానున్నది. స్మాలెన్స్కు మాస్కోరంగములలో గొప్ప రష్యను విజృంభణము ప్రారంభమగునూచనలు కనుపించుచున్నవి.

స్టాలిను గొప్ప ఎత్తు

ఈ విధంగా ముఖ్యమగు రైలుమార్గములను జర్మనుల చేతిలోనుండి లాగికొని వివిధ రంగములలో జర్మనుసేనలమధ్య సంబంధము లేకుండచేయుట స్టాలినుఎత్తుగడయైయున్నది. ఎటుపడి యుద్ధముచేయుటకు పెద్దసేనలు కావలెనుగాని రైలుమార్గముల నచ్చటచ్చట పట్టుకొనుటని విశేషమైనకష్టము లేకుండ కొనసాగకలదు. ఈపని పూర్తియై వివిధరంగములలో జర్మనుసేనలు విడివిడిగా చిక్కిపోయిన తర్వాత వాటిని నాశనము చేయుట సులభము.

వరోనెజు రంగం

వరోనెజురంగంఉత్తరభాగమున కాంటిమిరావ్కాకు కొంచెము ఉత్తరమున నున్న బొబోరోవ్కా అనుచోట, రష్యనులు జర్మనుసేనను భేదించుటవల్ల క్రమంగా తూర్పుకు పోయి రాస్టావు నుండి స్టాలిన్గ్రాడు రంగమునకు పోవు రైలుమార్గము వారు వశపరచుకొనుట కవకాశమున్నది. స్టాలిన్గ్రాడు రంగంలో డాన్‌వంపుకును, నాగ్లాటునకు మధ్య రష్యనుల బంధములో ఇమిడియున్న జర్మను సేనలకు సహాయము చేయుటకై రాస్టావునుండియే క్రొత్త జర్మనుసేనలు బయలుదేరుచున్నవి. ఈ సేనలే ఆ రష్యను బంధమును బయటినుండి భేదింపజూచును. రాస్టావునుండి స్టాలిన్గ్రాడు రంగమునకు పోవు రైలుమార్గము రష్యనుల వశమగునో మిక్కిలి ఆటలు సాగనేసాగవు.

వరోనెజురంగంలో 15శత్రుడివిజనులదుస్థితి

(3) వరోనెజురంగం దక్షిణభాగంలో అనగా డాన్‌వంపుకు పడమరగానున్న బయళ్లలో నైరుతిదిక్కుగా గొతిలోపోగారి వాయవ్యత్వమును, పడమర దిక్కుగా వాటవుటిను - రి నాయకత్వమునను, వచ్చిన రెండు గొప్ప రష్యను సేనల మధ్య 15 జర్మను డివిజనులు చిక్కియున్నవి. స్టాలిన్ గ్రాడు రంగములోవలె వరోనెజు రంగంలోను గొప్ప రష్యను సైనికవలయ మేర్పడగలదు.

(4) ఖార్కోవు - కాలెస్కయా - స్టాలిన్‌గ్రాడు రైలుమార్గమీద రష్యనులు దెబ్బతీయుచున్నారు.

(5) దక్షిణరష్యాలో స్టాలిన్ గ్రాడు రంగములోనే కాక వరోనెజురంగంలో కూడా రష్యనులు గొప్ప యుద్ధము ప్రారంభించుటవల్ల ఇకనను ఉత్తరమున స్టాలెన్‌స్కు మాస్కోరంగములతోకూడ ఇప్పుడే గొప్ప యుద్ధము బయలు దేరుచో, దక్షిణరష్యానుండి జర్మనులొక్క సేనసైనను పంపగలిగియుండరు. దక్షిణ రష్యాలోని వారికి తలయొక్కలు గానున్నది. స్మాలెన్స్కు మాస్కోరంగములలో గొప్ప రష్యను విజృంభణము ప్రారంభమగునూచనలు కనుపించుచున్నవి.

కార్మికపక్ష కార్యదర్శి అరెస్టు

కలకత్తా, డిసెంబర్ 20:—

భారత కార్మికపక్షము ప్రధాన కార్యదర్శి నిహారేందు దత్తుమజుందారుగారు 15 రోజులలోగా జిల్లా మేజస్ట్రేటు కోర్టుకు రావలెనని వారికి నోటీసు పంపబడెను. దత్తుగారు రాలేదు. అందువలన నిన్న దత్తుగారిని కలకత్తాలో అరెస్టుచేసిరి.

బొంబాయి మిల్లులో బాంబు

బొంబాయి, డిశంబరు 20:—

బొంబాయి నగరములో భైకుల్లాలో ఒక మిల్లు ఆవరణలో పలవక నాటుబాంబు ఒకటి కనబడెను. అది పేలలేదు. దానిని పోలీసువారు తీసుకొని పోయిరి.

కార్మికపక్ష కార్యదర్శి అరెస్టు

కలకత్తా, డిసెంబర్ 20:—

భారత కార్మికపక్షము ప్రధాన కార్యదర్శి నిహారేందు దత్తుమజుందారుగారు 15 రోజులలోగా జిల్లా మేజస్ట్రేటు కోర్టుకు రావలెనని వారికి నోటీసు పంపబడెను. దత్తుగారు రాలేదు. అందువలన నిన్న దత్తుగారిని కలకత్తాలో అరెస్టుచేసిరి.

బొంబాయి మిల్లులో బాంబు

బొంబాయి, డిశంబరు 20:—

బొంబాయి నగరములో భైకుల్లాలో ఒక మిల్లు ఆవరణలో పలవక నాటుబాంబు ఒకటి కనబడెను. అది పేలలేదు. దానిని పోలీసువారు తీసుకొని పోయిరి.

చైనాయుద్ధం:

జపాను రక్షణశ్రేణుల విధ్వంసము

యునానులో రాష్ట్రముప్రవేశింప జపానుయత్నం

చుంకింగు, డిసెంబరు 19:—

చైనా అధికారులు నేటిరాత్రి ఈక్రింది విధముగా ప్రకటించిరి:—

హోపూనుండి పెనుకకు మరలివెళ్లుచున్న జపానుసేనలు పాషీ ఆగ్నేయ మార్గంగుండి పై క్రొత్తగా నేర్పరచుకొన్న ఒక రక్షణశ్రేణిని చైనాసైనికులు పగ్గునస్థ చేసిరి. జపానువారి ప్రధానసైన్య మిప్పుడు జపూజేపైపుగా వెనుకకు తగ్గుచున్నది. వెనుకట్టునున్న జపానుసేనలు చైనావారిచే చుట్టు ముట్టబడినవి.

యునాను ప్రవేశింపయత్నం

బర్మాయందలి కెంగ్‌టంగునుపద్ద నున్న జపానుసేనలు సాకాలెయి వరకు దాటి చైనావారి స్థావరములపై దాడి చేయుచున్నారు. కెంగ్‌టంగు చైనా నైరృతి భాగములో నున్న యునాన్ రాష్ట్రదక్షిణ సరిహద్దుకు దగ్గరగా నున్నది. సాల్వీన్ మీదుగా జపానువారు గత మంగళవారమునాడు యునాను రాష్ట్రములో ప్రవేశింపప్రయత్నించిరి. కాని, చైనావారు జపానుసేనల నాపిరని వార్తలు వచ్చి యుండెను. ఇచ్చట జపానువారికి 30 వేల సేన యున్నట్లు అంచనా వేయబడినది.

మద్రాసు హైకోర్టు:

ప్రథమ ఆంధ్ర స్త్రీ అడ్వొకేటు

శ్రీమతి జి. దుర్గాబాయిగారి ఎన్రోలుమెంటు

(ప్రధాన న్యా॥ న్యా॥ లక్ష్మణరావుగారలు)

చెన్నపురి, డిసెంబరు 21:—

శ్రీమతి జి. దుర్గాబాయిగారు నేడు మద్రాసు హైకోర్టు అడ్వొకేటుగా చేర్పుకొనబడిరి. శ్రీ చింతసుంట రాఘవరావుగారు దుర్గాబాయిగారు కళాశాలయందు ప్రతిభావంతురాలై యుండెననియు మద్రాసు హైకోర్టు అడ్వొకేటుగ లోగడ వచ్చిన గౌరవ మీమెదేనని, ప్రధాన న్యాయమూర్తి వృత్తిలో ఆమెకు ఉన్నతమైన హోదా ప్రతిష్ఠ కలుగవలెనని ఆశించుచున్నామనికి ప్రధాన న్యాయమూర్తి అడిగినదానికి సమాధానముగ మద్రాసులోనే ఆమె ప్రాక్టీసు చేసెదనని తెలిపెను.

శ్రీ పి. ఆర్. రామచంద్రరావుగారి ఎన్రోలుమెంటు

సుప్రసిద్ధ పత్రికారచయిత శ్రీ పి. ఆర్. రామచంద్రరావుగారు నేడు న్యాయమూర్తులు ఎదుట అడ్వొకేటుగ చేర్పుకొనబడిరి. ప్రధాన న్యాయమూర్తి వీరందరు వృత్తిలో వృద్ధికి రావలెనని కోరిరి.

క్రొత్త అడ్వొకేట్లు

శ్రీ యస్. బాలయ్యశాస్త్రిరావు, శ్రీ కె. వి. నారాయణస్వామి, పి. కమలరెడ్డి, సి. రామారావు, ఆర్. సంతానంగారలు మద్రాసు హైకోర్టు అడ్వొకేట్లుగ నేడు చేర్పుకొనబడిరి.

వేలంనోటీసు

ప్రధాన గోదావరి జిల్లా తుని గ్రామంలోయున్న శ్రీరామ, క్రిష్ణా రైస్ మిల్లు అను స్టీమ్ యింజను గల రైసుమిల్లు అద్దెకు యిచ్చుటకు పబ్లికు వేలం చేయబడునుగాన సదరు మిల్లు అద్దెకు పుచ్చుకోదలచిన వారు ది 28-12-42 తేదిని సదరు మిల్లుకద్దకు రాకోరుచున్నాము. శాఖలనిన విశేషము సదరు మిల్లు మేనేజరు అయిన చామర్లకోట కాపురస్తులు కటకం వెంకట్రాజుగారి కుమారుడు వీరరాజుగారిని గాని తుని కాపురస్తులు చక్కా గవరయ్యగారి సూర్యనారాయణగారినిగాని అడిగి తెలుసుకోవలెను. సదరు తేదీని సదరు మిల్లు భాగస్తులు మెజారిటీని బట్టి ఆఖరు పాటదారునికి ఖాయపరచబడును.

కటకం వీరరాజు,
సామర్లకోట.

అజీర్ణము - వాంతులు

అజీర్ణము, పైత్యము, వాంతులు మొ॥ వాటిని హరించి జీర్ణశక్తిని కలిగించుటకు

{మహాఖండార్ధ్రిక లేహ్యం}

15 రుపా॥ డబ్బి రు 1/- వి. పి. రు 0-7-0

పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదవిదూషణం, పెరిదేవి, నెల్లూరుజిల్లా.

అజీర్ణాన్నిపారద్రోలండి!

దిక్కుమాలిన అజీర్ణమును పారద్రోలి, ఆరోగ్యవంతమగు, హాయిగల, జీర్ణశక్తి చేకూర్చుటకు 'బైసురేటెడ్ మగ్నీషియా' 'Bisurated Magnesia' బిళ్లలుగాని లేక పొడి పొర్లుగాని మీకు తోడ్పడును. ప్రపంచమంతటను డాక్టర్లు, 'బైసురేటెడ్ మగ్నీషియా' 'Bisurated Magnesia' ను వాడుదురు, సిఫార్సుచేయుదురు. బిళ్లలుగాని, పొర్లుగాని, కిమిష్టు అంగడిలవద్దను, బోర్డులోను దొరకును.

బైసురేటెడ్ మెగ్నీషియా

S. I. 3

MATRIMONIAL

"గొప్ప కుటుంబమునకు చెంది, బి॥ సం॥ కయున్ను, రు 4000 రాబడి గలిగి, చదువుసంధ్యలు తెలిసిన ఆర్యవైశ్య కన్యావితరణము, శాంత అస్తిగాను నిరుపాయముగాని కల ఆర్యవైశ్య యువకుడు (అమ్మాయితండ్రైనను సరే) పెళ్లిళ్లు లేక భార్యవిడిచితుడైనను సరే) కావలెనని కోరుచున్నది. వివరములు బ్రతికివారుగు మా దాసు, త్యాగరాయనగరు, పాండిబజారు పెట్టికోడ్డు 30 నెం. ఇంటిలో తెం. ధి. సుప్రగాటికి వ్రాయవచ్చును."

జ్ఞకటన

గుంటూరు డి॥ చిరాల సబ్ రిజిస్ట్రేవన్‌లో చేరిన పేటపాలెం గ్రామములోని 708 నంబరు యీనాంపట్టా భూములు రిజిస్ట్రేషన్ సర్వే॥ నెం 215/5 లో యు 1120 సెంట్లూ తూర్పు దక్షిణముల వైపు ప్రతిరం తూర్పువైపు రు 76 సెంట్లు భూమిలో పర్లా వెంటబడ్డా వుపయోగము, ఆక్షేపణ మీమెదేనని, ప్రధాన న్యాయమూర్తి వృత్తిలో ఆమెకు ఉన్నతమైన హోదా ప్రతిష్ఠ కలుగవలెనని ఆశించుచున్నామనికి ప్రధాన న్యాయమూర్తి అడిగినదానికి సమాధానముగ మద్రాసులోనే ఆమె ప్రాక్టీసు చేసెదనని తెలిపెను.

శ్రీ పి. ఆర్. రామచంద్రరావుగారి ఎన్రోలుమెంటు

సుప్రసిద్ధ పత్రికారచయిత శ్రీ పి. ఆర్. రామచంద్రరావుగారు నేడు న్యాయమూర్తులు ఎదుట అడ్వొకేటుగ చేర్పుకొనబడిరి. ప్రధాన న్యాయమూర్తి వీరందరు వృత్తిలో వృద్ధికి రావలెనని కోరిరి.

క్రొత్త అడ్వొకేట్లు

శ్రీ యస్. బాలయ్యశాస్త్రిరావు, శ్రీ కె. వి. నారాయణస్వామి, పి. కమలరెడ్డి, సి. రామారావు, ఆర్. సంతానంగారలు మద్రాసు హైకోర్టు అడ్వొకేట్లుగ నేడు చేర్పుకొనబడిరి.

వేలంనోటీసు

ప్రధాన గోదావరి జిల్లా తుని గ్రామంలోయున్న శ్రీరామ, క్రిష్ణా రైస్ మిల్లు అను స్టీమ్ యింజను గల రైసుమిల్లు అద్దెకు యిచ్చుటకు పబ్లికు వేలం చేయబడునుగాన సదరు మిల్లు అద్దెకు పుచ్చుకోదలచిన వారు ది 28-12-42 తేదిని సదరు మిల్లుకద్దకు రాకోరుచున్నాము. శాఖలనిన విశేషము సదరు మిల్లు మేనేజరు అయిన చామర్లకోట కాపురస్తులు కటకం వెంకట్రాజుగారి కుమారుడు వీరరాజుగారిని గాని తుని కాపురస్తులు చక్కా గవరయ్యగారి సూర్యనారాయణగారినిగాని అడిగి తెలుసుకోవలెను. సదరు తేదీని సదరు మిల్లు భాగస్తులు మెజారిటీని బట్టి ఆఖరు పాటదారునికి ఖాయపరచబడును.

కటకం వీరరాజు,
సామర్లకోట.

జ్ఞకటన

గుంటూరు డి॥ చిరాల సబ్ రిజిస్ట్రేవన్‌లో చేరిన పేటపాలెం గ్రామములోని 708 నంబరు యీనాంపట్టా భూములు రిజిస్ట్రేషన్ సర్వే॥ నెం 215/5 లో యు 1120 సెంట్లూ తూర్పు దక్షిణముల వైపు ప్రతిరం తూర్పువైపు రు 76 సెంట్లు భూమిలో పర్లా వెంటబడ్డా వుపయోగము, ఆక్షేపణ మీమెదేనని, ప్రధాన న్యాయమూర్తి వృత్తిలో ఆమెకు ఉన్నతమైన హోదా ప్రతిష్ఠ కలుగవలెనని ఆశించుచున్నామనికి ప్రధాన న్యాయమూర్తి అడిగినదానికి సమాధానముగ మద్రాసులోనే ఆమె ప్రాక్టీసు చేసెదనని తెలిపెను.

శ్రీ పి. ఆర్. రామచంద్రరావుగారి ఎన్రోలుమెంటు

సుప్రసిద్ధ పత్రికారచయిత శ్రీ పి. ఆర్. రామచంద్రరావుగారు నేడు న్యాయమూర్తులు ఎదుట అడ్వొకేటుగ చేర్పుకొనబడిరి. ప్రధాన న్యాయమూర్తి వీరందరు వృత్తిలో వృద్ధికి రావలెనని కోరిరి.

క్రొత్త అడ్వొకేట్లు

శ్రీ యస్. బాలయ్యశాస్త్రిరావు, శ్రీ కె. వి. నారాయణస్వామి, పి. కమలరెడ్డి, సి. రామారావు, ఆర్. సంతానంగారలు మద్రాసు హైకోర్టు అడ్వొకేట్లుగ నేడు చేర్పుకొనబడిరి.

వేలంనోటీసు

ప్రధాన గోదావరి జిల్లా తుని గ్రామంలోయున్న శ్రీరామ, క్రిష్ణా రైస్ మిల్లు అను స్టీమ్ యింజను గల రైసుమిల్లు అద్దెకు యిచ్చుటకు పబ్లికు వేలం చేయబడునుగాన సదరు మిల్లు అద్దెకు పుచ్చుకోదలచిన వారు ది 28-12-42 తేదిని సదరు మిల్లుకద్దకు రాకోరుచున్నాము. శాఖలనిన విశేషము సదరు మిల్లు మేనేజరు అయిన చామర్లకోట కాపురస్తులు కటకం వెంకట్రాజుగారి కుమారుడు వీరరాజుగారిని గాని తుని కాపురస్తులు చక్కా గవరయ్యగారి సూర్యనారాయణగారినిగాని అడిగి తెలుసుకోవలెను. సదరు తేదీని సదరు మిల్లు భాగస్తులు మెజారిటీని బట్టి ఆఖరు పాటదారునికి ఖాయపరచబడును.

కటకం వీరరాజు,
సామర్లకోట.



గుఱ్ఱం మార్కు
అహ్మదాంజనము
బాధపడుచున్న మానవకోటికి అమూల్యదాయకమైనది.

అరుదైన ఆరేబియాదేశపు రహస్యం. పత్యం, తత్వజ్ఞానంతో నిబిడీకృతమైనది. ఒక్క పొతాదుతో మీకు దాని శక్తిసామర్థ్యాలు తెలుస్తవి. దీనిని వాడి లాభం పొందండి.
ప్రతిచోట దొరకును. అహ్మదాంజన్ డిపో, బెజవాడ.

కదిలిన వండ్లను గట్టిపరచి
నల్లఒడి పాలయిన వండ్లను తెల్లపరచి
రక్తస్రావము బాపి పయోరియావ్యాధి (చీము జిగురు గుర్వాసన) నాశనము చేయగల
బాలాంజన్ డిపోవారి ఔషధరాజము
భాస్కర్ బిట్టర్స్
చిరకాలానుభవమున తయారు చేయబడి అనేకమందిచే కొనియాడబడుచున్నది.
సీసా 1-కి పోస్టేజిసహా రు 2-4-0, 3 సీసాలు ఒకేసారి రు 6-0-0
డిస్ట్రిబ్యూటర్లు:- జగదీశ్ & కంపెనీ, కాకినాడ.

పడుచుదనపు శక్తి
వెన్నెముక
ఆరోగ్యానికి
ధాతుపుష్టికి
మూలకందము.



శుక్ర
సంజీవని
జీవితంలో సుఖానికి, విజయానికి సాధకమైనది ధాతుపుష్టి. శరీరమునకు దార్ఢ్యతకు ఆధారమూలం వీర్యము. నిగ్రహశక్తి లేక అతిశయంతో దురభ్యాసాలకు అలవాటుపడి యౌవన గృహస్థాశ్రమజీవితంలోని ఆనందాన్ని పొందలేక దీనులై వున్నారు? దేహంలోని నరాల, ప్రత్యుత్పత్తికరయంత్రాలు చెడి దానివల్ల మనోశక్తి, కండరాల శక్తి తగ్గిపోతుంది. జీర్ణకోశము సరిగా పనిచేయదు. దానికి ఫలితంగా అమ్లము, అజీర్ణము లేక మలబద్ధము, మూత్రవ్యాధి, మత్తు, జ్ఞాపకశక్తి తక్కువగుట, తలదిమ్ము, చికాకు, అలసట, గుండెబలహీనత మొదలైనవి యేర్పడుతవి.

ధాతుపుష్టి తగ్గిపోయినప్పుడు శుక్రసంజీవని అమోఘమైన ఆయుర్వేదనిధి. అది ఔషధాహారము, త్వరగా గుణమిస్తుంది. అది ఔషధరూపకంగా జీర్ణశక్తిని వృద్ధిచేస్తుంది, నరాలను బలపరుస్తుంది, స్వప్నస్కలనాన్ని ఆపుతుంది. ఆహారరూపకంగా, అది సులభంగా జీర్ణమౌతుంది, (ప్రత్యేకంగా అష్టాంగలవణాలతో) క్రొత్త రక్తం పుట్టిస్తుంది, కండరాన్ని బలపరుస్తుంది, గుండె బలపరుస్తుంది, వేయేల, శరీరాన్ని దృఢపర్చి, ధాతుపుష్టిని చేకూరుస్తుంది. ఆరోగ్యంగా నున్నవారు సంసారసౌఖ్యం కూలంకషంగా అనుభవించటానికి శుక్రసంజీవిని యెక్కువ ఉపకరిస్తుంది.

శుక్రసంజీవన్
వెల రూ. 4/8/-
అష్టాంగలవణం
వెల రూ. -/9/-

అధ్యక్ష - డాక్టర్ జోగేన్‌చంద్రఘోష్, ఎం. ఏ. ఆయుర్వేదశాస్త్రి, యఫ్. సి. ఎస్. (లండన్) యం. పి. యస్. (అమెరికా) లోగడ భగల్పూర్ కాలేజీలో రసాయన శాస్త్రోపాధ్యాయులు.



ఉచితమైన ఔషధనిర్ణయవివరాలకు వ్రాసుకోండి. కోరిన వారికి క్యాటలాగు పంపుతాము.

సాధనఔషధాలయ-ఠక్కా.
ప్రశస్తమైన, ఆయుర్వేదౌషధముల తయారుచేయువారు.
బ్రాంచీలు, ఏజన్సీలు:-ఇండియాలో అంతటను, విదేశములలోను కలవు.
17-ఏ, బ్రాడ్వే, మద్రాసు : 115 శాంతాపేట, మైసూరు.

ఆంధ్ర, దత్తమండలములు, నైజామ్సు డొమినియనులలో
సాధన ఔషధాలయకు సోల్ యేజెంట్లు :
శ్రీనివాస మెడికల్ & ఫ్యాన్సీ మార్టు,
రేపల్లె (గుంటూరు జిల్లా)
ప్రతిచోట యేజెంట్లు కావలెను :: మరతులకు వ్రాసికొనుడు.

రాధాకృష్ణను, రెడ్డిగార్ల ఛాయాపటములు

(*)

బందరు పురమందిరములో ఆవిష్కరణము

(స్వకీయ విలేఖరి)

బందరు, డిశంబరు 16:—

నిన్న సాయంకాలము పురమందిరమున సర్ యస్. రాధాకృష్ణన్, సర్ సి. రామలింగారెడ్డిగార్ల ఛాయాపటముల బహిర్గతపర్పు సందర్భమున నొప్పసభ జిల్లాకలెక్టరుగారైన రావుబహదూర్ డి. మహంతిగారి అధ్యక్షతను జరిగెను. ప్రథమమున ఛాయాపటముల బహిర్గతపర్పుటకు ఏర్పడిన ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ మద్దూరి శేషాచలంగారు తమ నివేదిక చదువుచు ఛాయాపటముల బహిర్గతపర్పు నుద్దేశ్యము బందరుపౌరులలో నంకురించినతేదాది నిన్నటివరకు జరిగిన విషయములను విపులముగా తెల్పిరి. బందరు పురమందిర కార్యనిర్వాహక సంఘువారు పై ఇద్దరి ఛాయాపటములను పురమందిరములో నుంచుటకు ఒప్పుకొన్నందుకు కృతజ్ఞతను తెల్పిరి.

అధ్యక్షుని ప్రసంగం

అధ్యక్షులు ఉపన్యసించుచు సర్ రాధాకృష్ణన్ గారి మేధాశక్తిని గురించి మిక్కిలి ప్రశంసించి, వారు ప్రపంచఖ్యాతిగల పురుషులైనవారనిరి. వీరు మానవకోటి కందరికి ఆదర్శపురుషులనియు నిట్టి మహనీయుని ఛాయాపటము బహిర్గతపర్పుటకు అవకాశమిచ్చినందుకు అధ్యక్షులు పౌరులకు, ఆహ్వానసంఘమువారికి కృతజ్ఞత తెల్పి సర్ రాధాకృష్ణను గారి ఛాయాపటమును మహంతిగారు బహిర్గతపర్చిరి.

రెడ్డిగారి ప్రశంస

శ్రీ లక్కరాజు సుబ్బారావు పంతులుగారు (కాకినాడ) సర్ కట్టమంచి రామలింగారెడ్డిగారి జీవితము, ఆదర్శములనుగురించి సంగ్రహముగా చెప్పి శ్రీ రెడ్డిగారి ఛాయాపటమును బహిర్గతపర్చిరి.

రిటైర్డు సబుజడ్జిగారైన జనాబ్ యం. ఏ. ఇస్పహాని సాహెబుగారు ఆహ్వాన సంఘము తరపునను పౌరుల తరపునను బృందావనపురమందిర కార్యనిర్వాహక సభవారికి కృతజ్ఞత తెల్పిరి.

ఈ ఛాయాపటములను శ్రీ కాతా రామమోహన్ గారు స్వంత ఖర్చులతో తయారు చేసిరి.

పోలీసు ఆఫీసరుకు జరిమానా

అప్పీలులో తగ్గింపు

(స్వకీయవిలేఖరి)

రాజమండ్రి, డిశంబరు 18:—

లాంచి ప్రాప్రయిటరున్ను, వర్తకుడును అగు వై. కృష్ణమూర్తి అనునతడు భద్రాచలంనుండి లాంచిలో ప్రయాణము చేయుచుండగా ఆ లాంచిలోనే అప్పుడు పోలవరం పోలీసు సబుయిన్‌స్పెక్టరుగా నున్న జి. నరసింహారావునాయుడుగారున్ను, ఎస్. ముసెయ్య అనే హెడ్ కాన్‌స్టేబులున్ను ప్రయాణం చేయుచుండిరి. వీరు తన్ను దుర్భాషలాడి చెప్పుతో కొట్టినట్లు వారిపై కృష్ణమూర్తిగారు కేసు పెట్టగా, పెద్దాపురం సబుడివిజనల్ మేజస్ట్రేటుగారు విచారించి పోలీసుసబు ఇన్‌స్పెక్టరుగారిని, హెడ్ కాన్‌స్టబలును కూడా నేరస్థులుగా పరిగణించి, సబు ఇన్‌స్పెక్టరుగారికి 500 రూ॥ లు జరిమానా, అది ఇవ్వకపోయిన 2 మాసములు కఠినశిక్షయున్ను, కాన్‌స్టబులుకు 300 రూ॥ జరిమానాయున్ను, ఇవ్వకపోయిన 2 మాసములు కఠినశిక్షయున్ను విధించిరి.

అప్పీలు

ఈ కేసు తూర్పు గోదావరిజిల్లా జడ్జీగారైన యమ్. అనంతనారాయణన్ ఐ. సి. యస్. గారి వద్దకు అప్పీలుకు రాగా 15 వ తేదీని తీర్పు చెప్పుచు పోలీసు ఆఫీసరైనమాత్రమున తన అధికారమును దుర్వినియోగపరచి, పిచ్చిభ్రమతో తన ప్రతిష్ఠను నిలబెట్టుకొనెద మన్నంతమాత్రమున సాధారణ క్రిమినల్‌లా రూల్సుకు అతడు బద్ధుడు కాకపోడు అని చెప్పుచు సబు డివిజనల్ మేజస్ట్రేటుగారి తీర్పుతో ఏకీభవించి సబు ఇన్‌స్పెక్టరుగారి జరిమానా 150 రూ॥ లు కున్ను, కాన్‌స్టబులు జరిమానా 75 రూ॥ లు కున్ను తగ్గించిరి.

సబు డివిజనల్ మేజస్ట్రేటుగారు చెప్పిన ప్రకారం ఫిర్యాదీకి రూ 200 ఇవ్వవలసినదని చెప్పిరి.

శ్రీ॥ శ్రీ॥ పి. మాణిక్యమ్మాళ్

మదరాసు, డిశంబరు 21:—

శ్రీమతి పి. మాణిక్యమ్మాళ్ గారు (83) సండే అబ్జర్వరు పత్రికాసంపాదకులగు శ్రీ పి. బాలసుబ్రహ్మణ్య మొదల్యారుగారి తల్లి నిన్న ఆదివారము ఉదయము చనిపోయిరి.

కాకినాడలో ఆంధ్రాభ్యుదయోత్సవం

కళాశాల విద్యార్థులు జరుపుట

కాకినాడ, డిసెంబరు 18:—

శ్రీ పిఠాపురం మహారాజావారి కళాశాలా విద్యార్థిసంఘ యాజమాన్యమున ఆంధ్రాభ్యుదయోత్సవములు నిన్నటిరోజున కళాశాలా భవనమున ప్రారంభమయ్యెను. డా॥ పుట్టపర్తి శ్రీనివాసాచార్యులుగారు పతాకోత్సవము జరిపిరి. ప్రారంభోత్సవమునకు శ్రీ అవధాని శిరోమణి కాశీ కృష్ణాచార్యులుగారధ్యక్షులుగా నుండిరి. శ్రీ జయంతి గంగన్నగారు ఆంధ్రాభ్యుదయమును గురించి ఉపన్యసించిరి.

నిన్న సాయంకాలము డా॥ పి. శ్రీనివాసాచార్యులుగారు, శ్రీ కుందూరు ఈశ్వరదత్తుగారు ఆంధ్రేతిహాసమును గురించి ప్రసంగించిరి. ఈ రోజు ఉదయమున 'ఆంధ్రభామ-చాబ్రియము' గురించి సాహిత్యవిశారద శ్రీ కాళీపట్ట సుబ్బయ్యశాస్త్రిగారు, జనాబ్ ఉమర్ అలీషా కవిగారు, ఎం. ఎల్. ఏ (సెంట్రలు) ఉపన్యసించిరి. (స్వ. వి.)

హొసపేట చక్కెర ఫ్యాక్టరి

(:)

కంట్రోలువల్ల పనులు ప్రారంభింప వీలులేకపోయినది

(స్వకీయవిలేఖరి)

హొసపేట, డిసెంబరు 18:—

ప్రతిసంవత్సరమువలెనే ఈ సంవత్సరమును ఈడిసెంబరు మాసమున ఫ్యాక్టరీని నడుపుటకు గాను అధికారులు ప్రయత్నములను గావించిరి. కాని ప్రభుత్వమువారు చక్కెరకు, కంట్రోలుధరను, ఏర్పరచియుండుటవలనను, ఉత్పత్తియగు చక్కెరలో అధికభాగము, కంట్రోలు వెలతో ప్రభుత్వమువారికి యివ్వవలసి యుండుటవలనను, చెల్లు ధర 10 మణుగుల కు దాదాపు 25 రూపాయలనుండి, 30 రూపాయలవరకువుండుటవలనను, రైతులు తక్కువ ధరతో చెఱుకును ఫ్యాక్టరీకి సప్లయి చేయుటకు నిరాకరించుటవలనను, హెచ్చు ధరతో చెఱుకునకొని చక్కెరను తయారు చేసిన యెడల చక్కెర కంట్రోలు ధర తమ్ము బాధించుచుండుట వలనను, ప్రారంభించ ప్రయత్నపడిన ఫ్యాక్టరీపని మఱల నిలిపివేయబడినది. ఈ సందర్భమున ప్రభుత్వము వారివద్దకు ఫ్యాక్టరీవారు రాయబారము వెళ్లియుండులాగున తెలియుచున్నది.

బుక్కపట్టణం వర్తకునకు 500 రూ॥ లు జరిమానా

పెనుకొండ, డిసెంబరు 18:—

పెనుకొండతాలూకా బుక్కపట్టణమున నున్న తల్లం క్రిష్ణయ్యఅను వర్తకుడు, కంట్రోలు ధరలకన్న ఎక్కువగా కిరసనాయల్, చక్కెర, గోదుమలు అమ్మినందుకుగాను, బుక్కపట్టణం పోలీసువారు ఇండియా రక్షణచట్టము నడపరించి, 81 (4) సెక్షన్ క్రింద పెట్టబడిన కేసును జిల్లా మాజిస్ట్రేటుగారు విచారించి తీర్పు చెప్పుచూ, ముద్దాయికి 500 రూపాయల జరిమానా విధించిరి. జరిమానా చెల్లించని యెడల 6 మాసములు కఠినశిక్ష అనుభవించవలెననియు చెప్పిరి. (స్వ. వి.)

శ్రీ॥ శ్రీ॥ శ్రీ రాణి దాట్ల గోపాలయ్యమ్మగారు

తుని, డిసంబరు 15:—

పెద్దాపుర సంస్థానాధీశులైన శ్రీరాజా వత్సవాయి వెంకట సూర్యనారాయణజగపతి రాజావారి కుమార్తెయున్ను, శ్రీ దాట్ల వెంకటకృష్ణం రాజుగారి ధర్మపత్నియు అయిన గోపాలయ్యమ్మగారు, ఉరఫు చిట్టి అమ్మన్నగారు సుమారు 90 వత్సరములు జీవించి మొన్నటిరోజు రాత్రి 1 గంటకు స్వర్గస్థులైరి. ఆమెకు యిరువురు కుమార్లున్ను, వక కుమార్తెయున్నూ గలరు. (స్వ. వి.)

రాకపోకలు

మదరాసు, డిసంబరు 21:—

గవర్నరు పలహాదారు టి. ఆస్టిన్ గారు నిన్న బళ్లారికి వెళ్లిరి. పౌరరక్షణశాఖ డిప్యూటీ ఇన్‌స్పెక్టరు-జనరలు ఉత్తరజిల్లాలలో పర్యటన ముగించి నిన్నసాయంత్రం చెన్నపురికి తిరిగివచ్చిరి.

సర్ థామస్ ఎల్డర్టన్ గారు నిన్నసాయంత్రం మదరాసుకువచ్చి వెంటనే ఉదకమండలమునకు వెళ్లిరి.

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు) వారి
కుష్టు - సుఖ - చర్మ - బొల్లి
ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే. ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట చికిత్సకనిపెట్టి వేనకువేల రోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.
వివరములకు:— (4-65)
రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (వయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.

ఆర్షరసాయనశాల,
ముత్యాల.
ఆయుర్వేదౌషధములకు నిలయం

సులభమార్గము
దగ్గు,ఆయాసము
నివారించుకొనుటకు
కాశ్మీర్ ఒంటిటే
అన్నిచోట్ల దొరకును.
శ్రీరనముద్రం ఫార్మసీ, రాజమండ్రి



జమీందారుగారి
లివర్ క్యూర్
అభివందనములు
ఇతర ఔషధములకు లొంగని తీవ్రమగు నా లివర్ జబ్బును పోగొట్టి, నన్ను కాపాడినది.
అన్నిచోట్ల అమ్మబడును.
జమీందార్ వెంకటరమణయ్య & సన్స్,
మైలాపూరు, మద్రాసు.
బ్రాంచీలు:- కలకత్తా, బొంబాయి, బెంగుళూరు, తిరుచినాపల్లి, లక్నో, విజయనగరం.

We keep good time!

AND SO DO WE!



వెస్టెండ్ వాచ్
ఎకర్ బ్రయిట్ ఉక్కు ... ... రు. 54
రోల్డుగోల్డు ... ... రు. 65
9-క్యా. సాలిడ్ గోల్డు ... ... రు. 111



వెస్టెండ్ రిస్ట్లెట్స్
రోల్డుగోల్డు ... ... రు. 66
ఏ మోడల్‌లో నైనా లేడియం అంకెలు, ముల్లు రు. 3/-లు అధికం.

ఎల్లకాలమును వేళను సరిగా నుండును!
గడియారంపని సరిగా నైనను తెలుపడమే. వీండ్లకు పైగా నమ్మకంగా పనిచేయుటానికి దానిని మంచి పరికరాలతో, శుద్ధికలంగాతయారుచేయాలి. 'వెస్టెండు' వాచీలు అట్లాగే చేయబడ్డవి. అవి సమయం దేశమంతా వేలకొలది మనుష్యులకు సరైన సైను చూపించి వాటి పనితను అనే ఋజువుపర్చుకోవడంవల్ల లేటెస్టైనవుతున్నది. మీరుకూడ స్వంతంగా ఒకటి వుంచుకోండి. మీకు అన్నివిధాలా నచ్చి మీవు అందుబాటులోవుండే మోడల్సు ఎన్నో వున్నవి.

WEST END WATCH Co.
BOMBAY CALCUTTA

సచిత్రమైన కేటలాగు ఉచితంగా పంపబడును.
వెస్టెండ్ వాచ్ కంపెనీ,
బొంబాయి — కలకత్తా.

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY LTD.

బాంబే మ్యూచువల్ లైఫ్ అస్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.
(స్థాపితము 1871.)
భారతదేశమున అనాదిగానున్న గొప్ప మ్యూచువల్ లైఫ్ ఆఫీసు.
గత 70 సం॥నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది
హెడ్ ఆఫీసు:
బాంబే మ్యూచువల్ బిల్డింగ్సు,
ఫోర్టు, బొంబాయి.
సరసమైన షరతులకు ఏజంట్లు కావలెను.
తగిలిన అడ్రసునకు దరఖాస్తులను పంపుడు:
యస్. వి. రామస్వామి అండ్ బ్రదర్సు,
మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:
సేలం.



'దున్ని, ఆరబెట్టిన నేల యెప్పుడు ఆశాభంగం చేయదు'
బాగా దున్నుటకు పి ఎస్ జి నాగళ్లను వుపయోగించండి. అవి చౌక. వాడటం సులభము. పంట బాగా పండును. అన్నిభూములకు పనికివచ్చు పి ఎస్ జి నాగళ్లు కలవు.
పూర్తి వివరాలకు క్యాటలాగుకు వ్రాసుకోండి:—
పి. ఎస్. జి. అండు సన్సు ఛారిటీ ఇండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూటు,
పీలమేడు, కోయంబత్తూరు, దక్షిణ యిండియా.

మేము

501

'స్పెషల్'

ఉపయోగించుటకు కారణము

దీనిలో పసుపుకాయ పదార్థము లేదు.

501 స్పెషల్ అనగా ప్రసిద్ధమైన 501 వాషింగ్ బ్లూ కూడా అనియు, మరి కొంచెము తక్కువ. ఇంకోటి అనియు జోడింపబడ్డ. వ్యాబులు, బాయులు, టిన్నులు, పెట్టెలు మరియు ఇన్నిరకములలో అన్ని పెద్ద అంగడిలో దొరకును.

501 [illegible] మాత్రము 3 [illegible] అట్టు వస్త్రాలు ఉతుకుటకు.

టూత్‌పేస్ట్‌తో నేల్స్ డిసార్టుమెంటు: మద్రాసు ఆంధ్ర డిస్ట్రిబ్యూటర్సు, బి. [illegible] అయిల్ నిల్సు కంపెనీ, లిమిటెడ్. బెజవాడ & బొంబాయి.

F. S. 1948

ఉచితము

నెలకు రూ. 775 లు సంపాదించుకోండి

నెలకు మీరు రూ. 775/-లు సంపాదించుకోవాలని వుంటే మా ఫ్రెంచి గోల్డు యేజన్సీ తీసుకోండి. 6 రకాలు ఫ్రెంచి గోల్డు, ఒక జత ఫ్యాన్సీ గాజులు, ఒక జత చెవిపోగులు రెండు వుంగరాలు శాంపిళ్లుగా పంపుతాము. అధిక లాభాలు పూర్తి క్యాటలాగు, యేజన్సీ షరతులు ఉచితము నేడే వ్రాయండి. 1(2.118)

THE ALLIED TRADERS
(A. Pt.) P. B. 261, LAHORE.

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్ల బట్ట, నరమునొప్పి, ఋతు సంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి

నియమ సంధారము

మంచి బలమును కలుగజేయును

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసి, ఏలూరు.

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము

జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

శుభ వార్త

నేను రాజమండ్రిలో వసతికి నుండవలసి వచ్చినది. ప్రజలందరి యొక్క సౌకర్యము నిమిత్తము ఫార్మసీని కూడా రాజమండ్రిలోనే వుంచుట మంచిదని తలచి రాజమండ్రిలో నొక పెద్దభవనమును నిర్మించి ఫార్మసీ కార్యస్థానమును బెజవాడ నుండి రాజమండ్రికి మార్చితిని బెజవాడలో కూడ పెద్దభాగమే యున్నది. కనుక యికముందు వ్రాయుజాబులను

డా॥ ప్రభాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు, రాజమండ్రి. (M. S. M. Ry.)

ఆనెడి అడ్రసుకు వ్రాసినయెడల అన్ని విధముల సౌకర్యముగ నుండగలదు. ఇట్లు,

డాక్టర్ శ్రీప్రభ కృష్ణమూర్తిశాస్త్రి.

Rs. 5000 REWARD

దిగంబర మునిపుంగవునిచే కనిపెట్టబడినది. రసవిసారులు చేర్చక కస్తూరి, బంగారు, పిగాలయ పర్వత వనమూలికలతో సుశీలనము లోకములో లేకుండచేకుటకు, వీర్యపటుత్వము లేనివారికి వీర్యశక్తి కలిగించుటకు, సంతాన ప్రాప్తిలేని స్త్రీలకు పుత్రభిక్ష పెట్టుటకు ప్రయత్నించి ఈ మహౌషధరాజము వెల్లడిచేయుట కవకాశము కలిగించితిని.

గుణములేవో దీని పూర్వ వాసనలేకుండు. గంటలో వీర్యవృద్ధి శక్తిపరచి ఉల్లాసము కలిగించును. 60 మాత్రలు రూ. 5.

Dr. A. S. Murthy, Chicacole.

తెనాలి చిత్తూరులలో అరెస్టులు

అల్లూరు పోలీసుస్టేషను కేసు విచారణ

(మా విలేఖరుల వద్దనుండి)

తెనాలి, డిశంబరు 19:—

తెనాలిలో కాంగ్రెసు వాలంటియరు శ్రీ వెనిగళ్ల వెంకటకృష్ణయ్యగారిని గుంటూరు యస్. బి. సబ్‌ఇన్‌స్పెక్టరు కె. బి. యస్. ప్రసాద్‌గారు అరెస్టుగావించి తెనాలి సబ్‌జైలులో రిమాండునందుంచిరి.

తెనాలిలో నేడువుదయం 7 గంటలకు శ్రీ మునగాల మేధా దక్షిణామూర్తిశర్మ (తూములూరు) శ్రీ భీమవరపు నరసింహశర్మ, (తూములూరు) శ్రీ యార్లగడ్డ రామకోటయ్య, (పెదరావూరు) శ్రీ బోయపాటి సీతారామయ్య, (ఈపూరు) శ్రీ బొబ్బా సత్యనారాయణరావు, (మైనేనివారిపాలెం) గార్లు నగరసంకీర్తన గావించుచు నిషేధ వాక్యములు బలుకుచుండగా తెనాలి పోలీసువారు అరెస్టుగావించి తెనాలి సబ్‌జైలులో రిమాండులో నుంచిరి.

సముదాయిక జరిమానా వసూళ్లు

తెనాలి పట్టణముపై విధింపబడిన సాముదాయిక జరిమానాను ఇప్పటికి షుమారు 1 లక్ష 70 వేలు వసూలు గావించిరని తెలియుచున్నది.

అల్లూరు పోలీసు స్టేషను కేసు విచారణ

నెల్లూరు, డిసెంబరు 18:—

నెల్లూరు జిల్లా కోవూరు తాలూకా అల్లూరు పోలీసుస్టేషన్ తిరుగుబడ్డ కేసులో 12 మంది ముద్దాయిలు. ఈ కేసు నెల్లూరు సబ్‌డివిజనల్ మేజస్ట్రేటుగారు విచారిస్తున్నారు. ఇప్పటికి ప్రాసిక్యూషన్ తరపున 8 మంది సాక్షులను క్రాసుతో సహా క్షుణ్ణంగా విచారించినారు.

శ్రీ పొట్టి అళ్వారుశెట్టిగారి అరెస్టు

చిత్తూరు, డిసెంబరు 20:—

కార్యాంతరమున కోయంబత్తూరు జిల్లా ధారాపురమునకు వెళ్లియుండిన శ్రీ పొట్టి అళ్వారుశెట్టిగారిని ధారాపురములో వీరి బంధువులింటఅరెస్టుచేసి యుంచినట్లు అచ్చటి నుంచి యీ దినము తంతివార్త వచ్చినది.

మరియు, నీ దినము సాయంకాలము చిత్తూరు పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు, కొందరు కానిస్టేబుళ్లతోకలసి శ్రీఅళ్వారుశెట్టిగారి యింటిని శోధనచేసిరి. శోధనలో నేమిన్ని దొరకలేదు. అయితే గ్రూప్ ఫోటోలు నుండిన వీరి ఫోటోను మాత్రము కత్తిరించి తీసుకొనిపోయినట్లు తెలియుచున్నది.

గుంటూరులో తిరిగి అరెస్టులు

గుంటూరు, డిసెంబరు 19:—

నిన్న సాయంకాలము గుంటూరు పట్టణ పోలీసువారు ఇండియారక్షణ చట్టము క్రింది తిరిగి శ్రీయంతులు డాక్టరు చలపతిరావు, గుడ్డి వెంకట రంగయ్య గార్లను అరెస్టుచేసి సబ్‌జైలునందుంచిరి.

ఇంతకు పూర్వము శ్రీయుత చావలి సూర్యనారాయణగారిని అరెస్టుచేసిరి.

వెండల్‌విల్కీ భాషణాలు

(1 వ పేజి తరువాయి)

చూపటం తప్పుకావచ్చునేమో, కాని నేను వున్నయథార్థాన్ని చెబుతున్నాను.

మనలోని లోపాలు

'మిత్రరాజ్యాలలో ఏ రాజ్యంలోగానీ సామ్రాజ్యతత్వమున్నూ, జాతిభేదంలేని ఆధారపడిన ఆర్థికవిభేదాలున్నూ నిత్యమైనవే. బ్రిటిషువారి లోపాలను అమెరికనుల మన మనం ఆక్షేపిస్తున్నాము. మన యింటిని మనం పరిశుభ్రం చేసుకోవలసిందిఎంతో వున్నది.

అమెరికను ప్రజాజీవితంలో నీగ్రోల స్థానాన్నిగురించి మన అభిప్రాయాలు పూర్తిగా మార్చుకోవాలి. మన ఖండం యొక్క తీరుమేమనకు కావలసిందన్న మతాన్ని మార్చుకోవాలి. మన టారిఫ్ విధానాన్ని సవరించాలి. కొత్తగా వుదయించబోయ్యే అంతర్జాతీయత—నానా జాతి సమితివలె ప్రధానంగా రాచకీయ పునాదులమీద గాకుండా,—ఆర్థిక పునాదుల మీద ఆధారపడి వుండాలి.

వర్సెల్సు సంధిచరిత్ర పునః ప్రదర్శనం పనికిరాదు

"నే చెప్పదలచిన ప్రధాన విషయ మిది. దూరప్రాచ్యం, మధ్యప్రాచ్యం, సమీప ప్రాచ్యంలోవుండే దేశాన్నిటితో న్యాయంగాను, సమంగాను వ్యవహారాలన్నిటినీ పరిష్కరించుకోటం పైనే మనందరియొక్క ఆరోగ్యము, శాంతి, భద్రతలు ఆధారపడి వున్నవి. వర్సెల్సు సంధివల్ల ఇది జరగలేదు. మన మిప్పుడు దీనిని సాధించాలి.

సామ్రాజ్య తత్వం

సామ్రాజ్య తత్వం మీద ఇది నా ఆఖరు వ్యాఖ్యానం. బ్రిటిషు వలస రాజ్య విధానంవల్ల కలిగిన ప్రయోజనాలను నేను కాదనటంలేదు. నేను నా సంచారంలో తెలుసుకున్న ముఖ్య విషయ మేమంటే బ్రిటిషు వలసరాజ్య విధానంయొక్క ప్రస్తుత మందగతిని ఎవ్వరూ హర్షించటంలేదు. వారిని మనం తృప్తిపరచక పోతిమా వచ్చేమార్పు విప్లవ రూపంగా వస్తుంది."

ఆకివీడు అల్లరుల కేసువిచారణ

ముద్దాయిలపై ఛార్జి

భీమవరం అల్లరులకేసు విచారణ

భీమవరం, డిశంబరు 19:—

కడచిన ఆగస్టు 17-వ తేదీని ఇనటకు 10 మైళ్లదూరమునగల ఆకివీడు గ్రామములో జరిగిన అల్లరులకుగాను స్పెషల్ మ్యాజిస్ట్రేటు శ్రీ యం. మస్తాన్‌సాహెబు (యం. ఏ.) గారిచే భీమవరం స్పెషల్ మేజస్ట్రీటుకోర్టులో దాఖలుచేయబడిన మూడుకేసులలో నిన్నను పోలీసుస్టేషనుకు నిప్పంటించిన కేసువిచారణను స్పెషల్ మేజస్ట్రీటు శ్రీ ఐ. వి. శేషగిరిరావునాయుడుగారు ప్రారంభించినారు.

చార్జీలు

నిన్నను ప్రాసిక్యూషన్ తరపు సాక్ష్యము పూర్తిఅయినది. స్పెషల్ మేజస్ట్రీటుగారు ముద్దాయిలు అయిన శ్రీ బర్మా శేషరావు, పి. జానకిరామయ్య, శ్రీ మూరి నేడిరంగారావు, కనుమూరి వెంకట్రాజు, ఎం. సీతారామయ్య, బర్మా సత్యం, బర్మా సుబ్బారావు, చింతలపాటి పుల్లంరాజు గార్లపైనిన్ని, పరారీలోఉన్న ముద్దాయిలు అయిన జల్లు కృష్ణమూర్తి, జల్లు సుబ్బారావు, పి. లక్ష్మీనరసింహారెడ్డి, బూర సత్యం గార్లపై నిన్ను ఇం. పీ. కో. 147, 395, 149 సెక్షనుల క్రిందనూ, డిఫెన్సు చట్టం 35-4 క్రిందనూ, పెనాల్టీస్ హెచ్‌హాన్సుమెంటు, ఆర్డినెన్సు 6, 6 సెక్షనులక్రిందను చార్జిచేసినారు.

ఇందులో 1-4 ముద్దాయిలు చేసిన అక్రమ చర్యలో యితర ముద్దాయిలు గూడ ఏకోద్దేశ్యము కలవారై ఉన్నందున వారు కూడ 395, 149 సెక్షనులక్రింద నేరస్థులుగా చార్జిచేయబడిరి. ఆర్డినెన్సు 6 సెక్షనుక్రింద 1-4 ముద్దాయిలు మరణదండనకు కూడ అర్హులు కాగలరని ఛార్జిచేయబడిరి.

సదరు అన్ని చార్జీలకున్నూ ముద్దాయిలు నిర్దోషులమని చెప్పినమీదట ప్రాసిక్యూషను తరపు సాక్షులు ప్రతిరిగి కొందరు క్రాసు చేయబడిరి. కేసు తిరిగి ఈనెల 31 వ తేదీకి వాయిదా వేసినారు.

మిగిలిన రెండు కేసులవిచారణకు జనవరి రెండవతేదీకి వాయిదా వేసినారు.

అయిదారు ముద్దాయిల తరపున శ్రీ పెండ్యాల విశ్వనాథశర్మ, శ్రీ బోయ అచ్యుతరామయ్యగార్లుపనిచేయుచున్నారు.

ఆగస్టు 17 తేదీ అల్లరులకేసు

ఆగస్టు 17 తేదీని జరిగిన అల్లరుల కేసులోని మూడవ కేసు తిరిగి నేడు విచారణ ప్రారంభమైనది. హెడ్డుకానిస్టేబిల్ అయిన శ్రీ యం. నారాయణస్వామిగారు ప్రాసిక్యూషన్ సాక్షిగా విచారింపబడిరి.

ఈకేసు స్పెషల్ సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ మస్తాన్‌సాహెబు (ఎమ్. ఏ.) గారిచే, స్పెషల్ మేజస్ట్రేటు కోర్టులో 147, 148, 397, ఇం. పి. కో. 381, 149 ఇండియా 35 (4) డిఫెన్సు చట్టం 121 క్రిందను 4 ఎ.7 పెనాల్టీస్ ఎక్‌హాన్సుమెంటుఆర్డినెన్సుక్రిందను కేసు పెట్టినారు. ఇంకా విచారణజరుగుచున్నది. ఈకేసును యేలూరు పబ్లిక్ ప్రాసిక్యూటరు అయిన శ్రీ ఆర్. వి. రామారావునాయుడుగారు, ప్రాసిక్యూషన్ తరపుననూ, ముద్దాయిల తరపున మదరాసు బారిస్టర్ జేపా, యేలూరు కె. రాజన్న, ఈపట్టణములోని శ్రీ గంధం వెంకయ్యనాయుడు, బండారు నరసింహారావు, శ్రీ బోయ అచ్యుతరామయ్య, శ్రీ పి. వి. శర్మ, శ్రీ గూడూరి శ్రీరాములు వగైరాలు పని చేయుచున్నారు. ఈకేసులోని ముద్దాయిలు 46 మంది. (స్వ. వి.)

రైలుబండిలో స్పృహదప్పి పడియున్న వ్యక్తి

మదరాసు, డిశంబరు 20:—

ఈవాళ ఉదయం బొంబాయి మెయిలు చెన్నపురికి వచ్చినపుడు ఎవరో నిర్ ఏండ్ల మనిషి ఒక పెట్టెలో స్పృహదప్పి పడియుండెను. అతనిని జనరలు ఆసుపత్రిలో చేర్చిరి. అతడు నల్లమందును తీసికొని అది విషముగా పరిణమించి యుండవచ్చునని ఎంచబడుచున్నది.

మదరాసు హిందూమహాసభ కార్యాలయం

మదరాసు, డిసెంబరు 21:—

మదరాసు హిందూమహాసభ నూతన కార్యాలయం ఎస్‌ప్లనేడులో బొంబాయి మ్యూచుయల్ భవనములందు నిన్న సాయంత్రం తెరువబడెను. పండిత కృష్ణమూర్తి శాస్త్రిగారు పూజచేసిరి. అధ్యక్షుడు శ్రీ యం. రామప్పగారు మాట్లాడుతూ హిందువులు ఐక్యతతో పాకిస్థాన్ స్కీమును ప్రతిఘటించుట ఆవశ్యకమనుచూ యీ కార్యమున హిందువులందరు మహాసభకుతోడ్పాటు నొసగవలెని కోరిరి

న్యూగినీయుద్ధం

(1-వ పేజి తరువాయి)

భాగములు గాచీలి ఒకటి మడంగ్ తైపు, మరి యొకటి ఫిస్సాయ్ ఫుపైపు వెళ్లెను. ఈవార్తా నాదాలు ఈ రెండు స్థలములలోను పైని కలను దింపియుండవచ్చును. కాని ఈవార్త ధ్రువపడలేదు. అని మాకాగ్రహరు ప్రతినిధి చెప్పెను.

ఘోరపోరాటము జరుగుచున్నది

బూనాప్రాంతములో నింకను ఘోరముగా యుద్ధము జరుగుచున్నది. శత్రువు కందకములు త్రవ్వుకొని బలీయమగు గుర్లములనుండి పోరాడుచున్నాడు. భూసేనలకు సహాయము చేయుచున్న మన విమానములు సముద్రతీరప్రాంతములలో బాంబులువేసెను.

జపానీసు లాంచిని ముంచివేసిరి

తీరమునకావల ఒక జపానీసు లాంచిని ముంచిరి. ఈ ప్రాంతములలో జపానువారు బాంబులువేసిరి. కాని వానివల్ల నష్టమేమియు కలుగలేదు. గోనా పశ్చిమమున ఆస్ట్రేలియా కాపలాసేనలకును జపానీసు కాపలాసేనలకును యింకను సంఘర్షణలు జరుగుచున్నవి. అంబోగానదీ ముఖమునవున్న జపానువారు తుడిచివేయబడిరి.

బూనానాక్రమించు ప్రయత్నమును జపానువారు మానుకొనిరి

న్యూగినీయందలి వార్తా యిటరు విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

బూనాను ఆక్రమించు ప్రయత్నమును జపానువారు మానుకొనిరి. గోనావద్దనున్న పాపువాపై ఆగస్టు 22 తేదీన దాడి ప్రారంభించినప్పటినుండి వారికి అపజయములు, మిత్రమండలికి జయములు కలుగుచువచ్చినవి. ఆధిక్యత మిత్రమండలివారికి సంక్రమించినది. మిత్రమండలి నష్టముల కంటె జపానువారి నష్టములనేకరెట్లు యెక్కువ. అది గాక ఆస్ట్రేలియా యుద్ధ ప్రయత్నము బహు చురుకుగా జరుగుచున్నది. దుర్గమమైన పాపువా దేశంలో జపానువారిని మిత్రమండలివారు ఓడగొట్టిరి. మాంచేరు, మజెంగులవద్ద జపానువారు మన మీదికి రాక, ఆత్మరక్షణ చేసుకొనుచున్నారు.

ఇండియన్ బ్యాంక్

లిమిటెడ్.

ఫిక్సెడ్ డిపాజిట్లు

హెడ్డాఫీసులోను, బ్రాంచీలలోను ఫిక్సెడ్ డిపాజిట్లపై వడ్డీ దిగువ తెలిపిన రేట్లప్రకారము యివ్వబడును.

1 సం॥ము సాలుకు 2¼%
2 సం॥లు సాలుకు 2½%

సంవత్సరములోపు కాలవ్యవధిగల డిపాజిట్లమీది రేట్లకు వ్రాసి తెలిసికొనవచ్చును.

"ఆయుర్వేదశిక్ష"

(A TEXT-BOOK OF AYURVEDA)

సంపాదకులు:

డాక్టరు అచంట లక్ష్మీపతిగారు
గవర్నరుపేట, బెజవాడ.

5 సంపుటములు

2000 పుటలకు మించినగ్రంథము రు. 20

ఇందు పాశ్చాత్య వైద్యవిజ్ఞానమునందు అవసరమయిన విషయములు చేర్చబడును.

వెంటనే 5 రూపాయలు అడ్వాన్సు పంపించి పేరు రిజిష్టరు చేసుకొను వారికి రు. 15/-లకే యివ్వబడును.

మొదటి రెండుసంపుటములు వి. పి. గా ఐదేసి రూపాయలకు పంపించి మిగిలిన మూడు సంపుటములు ఉచితముగా పంపబడును.

MENSO

మెన్‌సో ఎంతకాలమునుండి బహిష్టకాలంలేనివారికి, దగ్గరవరకును. రు 2. లిబిడో—మధుదాయకమైన సంతోషాన్నిగలుగు. రూ 2. Dr.C. Bhattacharjee H.M.D. 40 యేండ్ల అనుభవము

264, Dasaswamedh Rd., Benares. City.

FREE

STANDARD HEALTH

A treatise giving sensational information on Body-building, Rejuvenation and other topics of vital interest.

GREENFIELDS LIMITED SRINAGAR KASHMIR

సాలమన్సు యుద్ధం

ముండాపై విమానదాడి

వాషింగటన్, డిసెంబరు 20:—

అమెరికను నౌకాకాళాధికారి క్రింది ప్రకటన గావించుచున్నారు:—

డిశంబరు 19 తేదీన నౌకాకాళవారి జలవిమానములు న్యూజార్జియా యందలి ముండా ప్రాంతముపై దాడి గావించినవి. చాల భవనములు తగలబడి నాశమయ్యెను.

మన విమానములు ముండాయందలి ఒక శత్రుస్థావరముపై బాంబులు వేసి చాల స్థలములలో మంటలు లేచునట్లుచేసి అడ్డమువచ్చిన 20 విమానములలో 8 విమానములు నాశము గావింపబడెను. అమెరికా సం॥రా॥ విమానములేవియు నష్టము కాలేదు.

ముండాపై 9 రోజులనుండి వరుసగా దాడులు జరుగుచున్నవి. ఇప్పుడు నాశమైన 8 విమానములతో సాలమన్సు యుద్ధములో మొత్తము 643 శత్రువిమానములు నాశమైనవి.

గుత్తికొ న్యూస్ వెండరు కావాలి

అనంతపురం జిల్లాలోని గుత్తి, మరియు పరిసర గ్రామములలో మా ఆంధ్ర, దిన, సచిత్రపత్రిక, భారతీ పత్రికలను వారి స్వంత బాధ్యతపై నిత్యము అమ్ముటకు న్యూస్‌వెండరు కావాలి. రూ. 300/- ధరావతు చెల్లించి గట్టి హామీతో పుచ్చుకుని కలవారే దరఖాస్తులు పంపాలి.

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

జన్మ నిగ్రహం

సులభమైన్యము లంటకుండుటకు, జన్మ నిగ్రహమునకు అమెరికన్ రబ్బరు సాధనములు వాడుకొనవచ్చును. స్త్రీలకు 2-8-0, పురుషులకు 6 పెస్ట్రేరు 2-8-0 శీలాసు ఉచితము.

Dr. A. S. Murthy, Chicacole.

మీరు మొదట చూచేది ధరలం అది సహజమే!

ధరలనుగురించి బాగుగా విచారించినతరువాత మీరు మా షాపులోనే కొనుటకు తీర్మానించుకొనెదరు.

ఎందుచేత ననగా,

మీరు మా

సరకుల నాణ్యతం, స్టయిలు, ఫ్యాషను, మన్నుగడలయందు పూర్తిగా నమ్మకం కలిగి యుండగలరు.

కిషిన్‌చంద్ చల్లారాం

అభిమాన దుకాణము, మాడరన్ షాపు,
71-72, రత్తన్‌బజారు. 181, మౌంట్‌రోడ్, మద్రాసు.

క్రిస్టమస్, నూతన సంవత్సరము, సంక్రాంతి, పెండ్లిండ్ల ఋతువులకు క్రొత్తరకము గుడ్డలు వచ్చినవి.

వచ్చి మీరే స్వయముగా చూచి కొనుడు. కొనుటకు విశేషముగా ప్రజలు వచ్చుచున్నారు.

మీ నరాలకు మంచి రకం సిగరెట్టు అవసరం-

అందుకని—యెప్పుడూ

పాసింగ్ షో

కాల్చండి

బంగారంవంటి రంగు,

బంగారంవంటి

సరుకు

ప్యాసింగ్ షో సిగరెట్లు నాణ్యంలో పెద్దవంత పొయ్యటమూ అందరకు చేతనయినవి—అందుచేతనే వాటిపొగ మీ కంఠాయి గొల్పుతుంది. అవి మీ నరాలను నిశ్చలపర్చి, మీరు యుక్కువ ఉత్సాహంగా పనిచేయునట్లు సాయపడును. ఇవ్వాళే ప్యాసింగ్ షో పూరించండి.

2½ అణాలకు పది

PSC/77

పెద్ద కిస్టులు & మాన్యుఫాక్చరర్లు

[illegible] సుగంధద్రవ్యాలు, అరుదైనవి మరియు నూతనమైన నూనెలు, ఎరువులకు

R. S. KOTHARY & COMPANY
7, Karbala Mohammad Str.
Calcutta : Cable : Overmatch :

పేజీలు 1168 **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0

[illegible] భూషణ, భీమశ్వర, సీటూరి వాసుదేవశాస్త్రి విరచితము. సమస్తమూలికల ఉత్పత్తిస్థానములు, రసక్రియావిపాకములు, గుణగతులు, గొప్ప ఔషధయోగములు అభివర్ణింపబడినవి. ఇవి వైద్యశాస్త్రము పరిచయించియు గుణములు తెలుపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర డైరెక్టుగా కేవలం తెలుపవలెను. చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. పరమేశ్వరి ప్రెస్, రాజమండ్రి, అని వ్రాసేది.

ప్రాణరక్షణకు

భీమా

భీమాకు

ఇండియన్ స్టాన్ మ్యూచుయల్

ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

మచిలీపట్టణము

వారికి దరఖాస్తు చేయండి!

మామూలు పురజనుల కందరికీ యుద్ధ సమయములో ప్రాణాపాయ బాధ్యత వహించగలదు.

అన్ని జిల్లాలలోను చురుకుగా పనిచేయగల యేజెంట్లు కావలెను.

వివరములకు:—

తల్లాప్రగడ రామారావు,
జనరల్ మేనేజరు.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.